



# విజయభాను






విశాఖపట్నం, శుక్రవారం 18-10-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 33 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### చిన్న పరిశ్రమలను ఆదుకునేందుకే

# వైఎస్సార్ నవోదయం




## ఆర్థిక కష్టాల్లో ఉన్న పరిశ్రమలకు చేయూత

## లక్షలాది మందికి ఉపాధి

## సీఎం జగన్ శ్రీకారం

అమరావతి: ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సూక్ష్మ, చిన్న మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమలను ఆదుకునేందుకు వైఎస్సార్ నవోదయం పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ఊరటగా కొత్త పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకానికి గురువారం సచివాలయంలో సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక కష్టాల్లో ఉన్న ఎంఎస్ఎంఈలకు ఈ పథకం చేయూతనిస్తుంది. ఈ పథకం ద్వారా సుమారు తరువాయి 2లో..

### ఆర్టికల్ 370పై ప్రతిపక్షాలవి

# అర్థంలేని వ్యాఖ్యలు

### ప్రధానమంత్రి నరేంద్రమోదీ



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై ప్రతిపక్షాలు అర్థంలేని వ్యాఖ్యలు చేస్తున్నాయని, ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ మూర్ఖంగా మాట్లాడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి మండిపడ్డారు. ఆర్టికల్ 370 రద్దుపై ప్రతిపక్షాల మూర్ఖపు వాదనను, వారు చేస్తున్న హేళనను చరిత్ర గుర్తుంచుకుంటుందని, వారిని చరిత్ర క్షమించబోదని ఆయన అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీడ్ జిల్లా పర్లీలో గురువారం ఆయన ర్యాలీలో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరాశానిస్పృహల్లో కూరుకుపోయారని, అదే సమయంలో కమలం కార్యకర్తల్లో ఉత్సాహం కొత్త పుంతలు తొక్కుతోందని ప్రధాని మోదీ అన్నారు. పరాజయ నిరాశమయ దృక్పథంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎలా సేవ చేయగలదని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తరువాయి 2లో..

### ఆడపిల్లలు, మహిళల రక్షణ కోసమే

# 'వైఎస్సార్ కిశోర పథకం'

- ఆడపిల్లలకు, మహిళలకు పూర్తి రక్షణ, స్వేచ్ఛ
- ప్రారంభించిన హోంమంత్రి సుచరిత
- మహిళల కోసమే మద్యపాన నిషేధం వైపు సీఎం అడుగులు



గుంటూరు: రాష్ట్రంలోని ఆడపిల్లలకు, మహిళలకు పూర్తి రక్షణ, స్వేచ్ఛ ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షకు అనుగుణంగా రూపొందించిన 'వైఎస్సార్ కిశోర పథకం' లాంఛనంగా ప్రారంభమైంది. ఈ పథకాన్ని హోంమంత్రి మేకతోటి సుచరిత, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తరువాయి 2లో..

## నవంబర్ మూడో వారం నుంచి పార్లమెంట్ శీతకాల సమావేశాలు?



న్యూఢిల్లీ : శీతకాల పార్లమెంట్ సమావేశాలు నవంబర్ మూడో వారంలో జరిగే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై చర్చించడానికి పార్లమెంటరీ అఫైర్స్ కమిటీ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇంట్లో సమావేశమైంది. అయితే సమావేశాలు ఎప్పటి నుంచి ప్రారంభమవు తా యన్న అంశంపై ఈ కమిటీ ఎలాంటి కచ్చితమైన నిర్ణయానికి మాత్రం రాలేదు. కానీ, నవంబర్ మూడోవారంలో సమావేశాలు జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తరువాయి 2లో..

## ఏపీలో మరో చారిత్రాత్మక నిర్ణయం

### ఏపీపీఎస్సీలో ఇంటర్వ్యూలు రద్దు

### మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలు భర్తీ

### ఏపీపీఎస్సీపై సీఎం జగన్ సమీక్ష

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. 2020 జనవరి నుంచి భర్తీ చేసే ఉద్యోగ నియామకాల్లో ఇంటర్వ్యూ విధానాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి కేవలం రాత పరీక్షలలో మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేయనుంది.

**ఏపీపీఎస్సీపై సీఎం జగన్ సమీక్ష**

కాగా అంతకు ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీపీఎస్సీ జాబ్ క్యాలెండర్‌పై సమీక్ష నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరిలో ఉద్యోగాల భర్తీపై క్యాలెండర్ రూపొందించాలని అధికారులకు సూచనలు చేశారు. అత్యంత పారదర్శకంగా ఏపీపీఎస్సీ ఉద్యోగాలు భర్తీ చేయాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఏపీపీఎస్సీ నిర్వహించే ప్రతి పరీక్షలో ఐఐటీ, ఐఐఎం భాగస్వామ్యం అయ్యేలా ఆలోచన చేయాలని అన్నారు. అలాగే అత్యవసర సర్వీసులు అందిస్తున్న విభాగాల్లో పోస్టుల భర్తీకి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ప్రతి నోటిఫికేషన్ కోర్టు కేసులకు దారి తీస్తుందని అధికారులు చెప్పగా, ఇకపై అలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచనలు చేశారు. కాగా ఉద్యోగ నియామకాల్లో మరింత పాదర్శకత దిశగా సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి సీతారామాంజనేయులు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ మేరకు జనవరిలో కొత్త నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏపీపీఎస్సీ సన్నాహాలు చేస్తోంది.

### శాంతిభద్రతల పరిరక్షణలో

## 'పోలీసుల సేవలు ప్రశంసనీయం'

### రక్తదాన శిబిరాన్ని సందర్శించిన మంత్రులు



విజయవాడ: శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రులు కురసాల కన్నబాబు, వెల్లంపల్లి శ్రీనివాస్‌లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కురసాల మాట్లాడుతూ.. నిత్యం కష్టపడి పనిచేస్తూ.. సమాజాన్ని కాపాడటంలో పోలీసుల పాత్ర మరవలేనిదన్నారు. రాష్ట్రంలో నక్సల్స్ దాడుల్లో అనేక మంది పోలీసులు అమరు లయ్యాం ´న్నారు. పోలీసుల సంక్షేమ కోసం తొలిసారిగా వారాంతరపు సెలవును మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. సుమారు 600 మంది పోలీసులు, సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. సమాజానికి తమ వంతు సేవ చేయాలన్న పోలీసు శాఖ సంకల్పం అభినందనీయమని కురసాల కన్నబాబు అన్నారు.

సేవలు ప్రశంసనీయం:వ ంత్రి వెల్లంపల్లి

కుటుంబాలను సైతం వదిలి నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే పోలీస్ శాఖ సేవలు ప్రశంసనీయమని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. దసరా ఉత్సవాలు విజయవంతం కావడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా తరువాయి 2లో..

## రాయల్ వశిష్ట బోటు ఆనవాళ్లు తెలిశాయి



తూర్పు గోదావరి : కచ్చులూరు వద్ద గోదావరిలో మునిగిపోయిన రాయల్ వశిష్ట బోటును వెలికితీత పనులు కొనసాగుతున్నాయి. బోటు వెలికితీతకు యత్నిస్తున్న ధర్మాడి తరువాయి 2లో..

### జర్నలిస్ట్ హత్య..

## విప్, వైసీపీ ఎమ్మెల్యేపై కేసు నమోదు

తూర్పుగోదావరిః తూర్పుగోదావరి జిల్లా తునిలో జర్నలిస్ట్ హత్యకేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విలేఖరి సత్యనారాయణ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మొత్తం ఆరుగురిపై కేసు నమోదు చేశారు. వీరిలో వైఎస్సార్సీపీ తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాతో పాటూ మరో ఐదుగురిపై కేసు నమోదయ్యింది. ఆరో నిందితుడిగా ఎమ్మెల్యే పేరును చేర్చారు. ఈ కేసులో పోలీసులు విచారణ కొనసాగుతోందని పెద్దాపురం డీఎస్పీ తెలిపారు.

రెండు రోజుల క్రితం (15-102019) రాత్రి తుని మండలం ఎస్.అన్నవరం దగ్గర సత్యనారాయణను హత్య చేశారు. ఆయన టి.వెంకటాపురం నుంచి ఎస్.అన్నవరం వెళుతుండగా గుర్తు తెలియని దుండగులు కిరాతకంగా నరికి చంపారు. సత్యనారాయణ ఆంధ్రజ్యోతి పత్రికకు తొండంగి మండలానికి విలేకరిగా పని చేస్తున్నారు. ఈ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది.

## భారత ఆర్థిక వ్యవస్థపై మాజీ ప్రధాని కీలక వ్యాఖ్యలు



ముంబై: కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా 2024నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని తాను అనుకోవడం లేదని తెలిపారు. ముంబైలో ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటికేడు దేశ వృద్ధి రేటు పతనమవుతుండటం వల్లే తాను ఈ విధంగా మాట్లాడుతున్నాని వివరించారు. 2018లో 2.7 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ.. 2024కల్లా 5 ట్రిలియన్ డాలర్లకు చేరాలంటే దేశ వృద్ధి రేటు 10-12 శాతం ఉండాలన్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎమ్ఎఫ్) నివేదికను మన్మోహన్ ప్రస్తావించారు. 2019లో భారత వృద్ధి రేటు 7.3 శాతంగా నమోదవుందని అంచనా వేసిన ఐఎమ్ఎఫ్ తర్వాత దాన్ని 6.1శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. కాగా.. భారత ఆర్థిక వ్యవస్థపై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలను నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ రాజీవ్ కుమార్ ఖండించారు. 2024 తరువాయి 2లో..




# చోడవరంలో జిల్లాస్థాయి యోగా పోటీల పోస్టరు ఆవిష్కరణ

చోడవరం : పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఈ నెల 20 శుక్రవారం(రేపు) జరిగా జిల్లా స్థాయి యోగా పోటీల పోస్టరును స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ బుధవారం రాత్రి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. పతంజలి యోగా శిక్షణా కేంద్రం, చోడవరం నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలు జిల్లా నలు మూలల నుంచి వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది పాల్గొని యోగా ప్రద ర్శించనున్నారని పతంజలి యోగా కేంద్రం నిర్వాహకులు, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు పుల్లేటి సతీష్ తెలిపారు. ఆశక్తిగల వారు వెంటనే సంప్రదించాలని కోరారు. యోగా పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనకాపల్లి ఎం.పి భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ వివిధ ప్రాంతాలకు చెందిన యోగా నిష్ణాతులు తదితరులు పాల్గొననున్నారన్నారు. ఈ కార్యక్రమం లతో పసుమర్తి అశోక్, కివలపాటి రామ్మూర్తి, బర్నికాల మో హన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి యోగా పోటీలు పోస్టరు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు

## ఇళ్ళ స్థలాలు కోసం గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చు



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో గురువారము గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ఇప్పటివరకు ఏవరైనా ఇల్లు స్థలాలు కోసము దరఖాస్తు చేసుకోలేనివారు ఉంటే గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చు అని పరవాడ మాజీ సర్పంచ్ చుక్కరాము నాయుడు, వైసీపీ సీఈసీ సభ్యులు పైల శ్రీనువాసురావు, మాజీ ఎంపిటిసి సభ్యులు సిరపురపు అప్పలనాయుడు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వీఆర్వో, స్థానిక నాయ కులు బండారు రామారావు, పోతల అప్పల నాయుడు, కావలి వాసు, కోన రామారావు మరియు గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




క్యాన్సర్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోపినాద్, స్థానిక బాలికోన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. ఆయనతోపాటు పిఆర్టియు మండల కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## రైతు భరోసా ప్రజాసాధికారత సర్వే విధిగా చేయించుకోవాలి

### అనంతగిరి మండల తహశీల్ధార్ వెంకట వరప్రసాద్

అనంతగిరి : జాయింట్ కలెక్టర్ విశాఖపట్నం వారి మరియు సబ్ కలెక్టర్ పాడేరు వారి ఆదేశములు అనుసరించి. అనంతగిరి మండలంలో రైతు భరోసా ఇంకను పిఎస్ఎస్, అనగా ప్రజా సాధికారిక సర్వే రైతులకు అందరికీ గ్రామ రెవెన్యూ అధికారులు రేపటినుండి ప్రజా సాధికార సర్వే ప్రతి గ్రామ రెవిన్యూ. అధికారి చేయిదురు. ఈనెల 18 నుంచి 29వతేదీ వరకు జీనబాడు,పెద్ద కోట, పినకోట, పంచా యతీలు దేవరాపల్లి లోను చిలకల గడ్డ కాశీపట్నం, ములియ గుడ, మరియు అనంతగిరి అనంతగిరిలోను ప్రజాసాధికారిక సర్వే చేయుదురు కావున రైతు భరోసా రైతులు ప్రజాసాధికారిక సర్వే లేని రైతులు అందరూ గ్రామ రెవెన్యూ అధికారులను కలవ వలెను. గ్రామ రెవెన్యూ అధికారులు కూడా ఆయా గ్రామ పంచా యతీల్లో ఉండవలెను. ఈ విషయము అనంతగిరి తాసిల్దార్ వెంకట వరప్రసాద్ పత్రికలకు తెలిపారు.

## జివిఎంసి కమిషనర్ సృజనని కలిసిన దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖ సిటీః విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ జీవీఎంసీ కమీషనర్ సృజనని మర్యాదపూర్వకంగా జీవీఎంసీ ఆఫీసులో కలిసి విశాఖ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా ముస్లిమ్ కొరకు 25వ వార్డు హాజీ అబూసారంగ్ మస్జీద్ స్మశానవాటికను ఎక్స్‌టెన్షన్ కమ్యూనిటీ హాల్, 22వ వార్డు- చెంగలరావుపేట ముస్లిమ్ స్మశానవాటిక లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, 27వ వార్డు, 44వ వార్డులో - క్రిస్టియన్ స్మశానవాటిక అభివృద్ధి పనులు 23వ వార్డు - రెల్లి కులస్తులకు శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం ఆవరణలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం వివిధ ఏరియాల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు 27వ వార్డు గొల్లలపాలెం , 23వ వార్డు రంగిరీజు వీధి, 25వ వార్డుచిలకపేట 24వ వార్డుబుక్క వీధిల్లో మరియు ప్రధానంగా విశాఖ దక్షిణంలో మొత్తం10,431 మంది హౌసెస్ కొరకు బ్యాంక్ డి.డి లు కట్టిన వారందిరికి హౌసెస్ అలాట్మెంట్ చేయాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

## చిన్న పరిశ్రమలను ఆదుకునేందుకే వైఎస్సార్ నవోదయం

80,000 యూనిట్లు ప్రయోజనం పొందనున్నాయి. లక్షల మందికి ఉపాధి కల్పించే ఎంఎస్ఎంఈలను ఆదుకునేందుకు సీఎం ఈ పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. వైఎస్సార్ నవోదయం పథకం కింద ఎంఎస్ఎంఈలకు ఆర్థిక తోడ్పాటును అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.10 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఇళ్ల స్థలాల పంపిణీపై సీఎం జగన్ సమీక్ష

ఇళ్ల స్థలాల పంపిణీపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం ఉదయం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులకు సీఎం వైఎస్ జగన్ పలు ముఖ్య సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, బొత్స సత్యనారాయణ, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు, మహిళల రక్షణ కోసమే 'వైఎస్సార్ కిశోర పథకం'

తానేటి వనిత గురువారమిక్కడ ప్రారంభించారు. అనంతరం హోంమంత్రి సుచరిత మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు పూర్తి భద్రత కల్పించాలనేదే సీఎం జగన్ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఏపీలో మహిళలకు 50 శాతం అవకాశాలు ఇచ్చిన వ్యక్తి జగన్ అని కొనియాడారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. తరం మారుతోంది.. మనం కూడా మారి, తలరాతలు మార్చుకోవాలని హితవు పలికారు. స్మార్ట్ ఫోన్‌లు అనర్ధాలకు కారణం అవుతున్నాయనీ.. ఒత్తిడితో సహా అనేక సమస్యలను యువత కొని తెచ్చుకుంటున్నారని అన్నారు.

మహిళల కోసమే

మద్యపాన నిషేధం వైపు సీఎం అడుగులు

మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... మద్యంపై వచ్చే ఆదాయం తగ్గినా మహిళల కోసం సీఎం జగన్ మద్యనిషేధం వైపు నడుస్తున్నారని పేర్కొన్నారు. వ్యక్తి జీవితంలో 'కీలకమైన బాల్యంలో తల్లిదండ్రులు చెప్పినట్లుగా నడుచుకోవాలని, అదేవిధంగా యవ్వనంలో తల్లిదండ్రులను మోసం చేయకుండా సొంత నిర్ణయాలు తీసుకోవాలి' అని చెప్పారు. యవ్వనంలో వ్యక్తిగత పరిశుభ్రత అనేది చాలా కీలకమని, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ లేకపోవటం వలన చాలా నష్టం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. పరిస్థితులను బట్టి గుడ్ టచ్., బ్యాడ్ టచ్‌లను గుర్తించాలని, ఎవరైన ఇబ్బంది పెడితే.. వెంటనే పెద్దలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ కూడా పాల్గొన్నారు.

## ఆర్టికల్ 370పై ప్రతిపక్షాలవి అర్థంలేని వ్యాఖ్యలు

మహారాష్ట్ర ఓటర్ల మాదిరిగానే బీడ్ జిల్లా ఓటర్లు బీజేపీ వైపే ఉన్నారని, ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చరిత్రాత్మక విజయం సాధించబోతున్నదని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ సహా అన్ని పార్టీల అగ్రనేతలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నెల 21న మహారాష్ట్ర, హరియాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## నవంబర్ మూడో వారం నుంచి పార్లమెంట్ శీతకాల సమావేశాలు?

కేంద్రంలోకి కీలక అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ సమావేశ వివరాలను ప్రధాని మోదీకి వివరించిన తర్వాతే తుది నిర్ణయం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. దేశం ఆర్థిక మాద్యంలో కూరుకుపోయిందని విపక్షాలు ప్రభుత్వంపై ముప్పేటా దాడి చేస్తుండటంతో పార్లమెంట్ సమావేశాలు కీలకంగా మారాయి.

## రాయల్ వశిష్ట బోటు ఆనవాళ్లు తెలిశాయి

సత్యం బృందం బోటు ఆచూకీని కనుగొంది. ఈ క్రమంలోనే సత్యం బృందం వేసిన యాంకర్‌కు బోటు రెయిలింగ్ తగిలింది. యాంకర్ లాగడంతో బోటు రెయిలింగ్ బయటకు వచ్చింది. దీంతో సత్యం బృందం మరోసారి తన ప్రయత్నించింది. దేవుడిగొంది ఇసుక తిన్నె వద్ద ఒడ్డు నుంచి సుమారు రెండు వందల మీటర్ల దూరంలో బోటు ఉన్నట్టు గుర్తించామని సత్యం బృందం తెలిపింది. అయితే చీకటి పడటంతో మూడో రోజు బోటు వెలికితీత పనులను నిలిపివేశారు. మరోవైపు కాకినాడు పోర్ట్ అధికారులు బోటు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ధర్మాడి సత్యం బృందాన్ని అడిగి బోటు ఆచూకీకి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## భారత ఆర్థిక వ్యవస్థపై మాజీ ప్రధాని కీలక వ్యాఖ్యలు

కల్లా దేశ ఆర్థిక వ్యవస్థ కచ్చితంగా 5 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధి రేటు 8-8.5 శాతంగా నమోదవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో 'పోలీసుల సేవలు ప్రశంసనీయం'

నిర్వహిస్తున్నారని సీపీ ద్వారకా తిరుమలరావును మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అభినందించారు.

అపోహలను పొగొట్టడమే లక్ష్యం: సీపీ

అక్టోబర్ 15 నుంచి 21వ తేదీ వరకు వారం రోజుల పాటు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని విజయవాడ సీపీ ద్వారాక తిరుమలరావు తెలిపారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు పోలీసు శాఖ ఉపయోగించే ఆయుధాల గురించి అవగాహన కల్పించామన్నారు. సమాజంలో పోలీస్ శాఖ పట్ల ఉన్న అపోహలను పొగొట్టాలన్నదే తమ లక్ష్యమన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ద్వారక తిరుమలరావు పేర్కొన్నారు.

## దీపావళికి స్వాగతం పలుకుతున్న వాల్ మార్ట్ ఇండియా




విశాఖపట్నంః ఉత్తేజ భరిత దేశీయ ఉత్పత్తులు అద్భుత శ్రేణి పండుగ సామగ్రి, 95 శాతానికి పైగా ఉత్పత్తులు దేశీయ మార్కెట్ నుంచి సోర్సింగ్ చేయబడ్డాయి. మరెన్నో ఎంఎస్ఎంఈ సరఫరా దారులచే దేశీయంగా అభివృద్ధి చేయబడ్డాయి. రూ.50 నుంచి రూ.20,000 వరకు ధరశ్రేణిలో విశిష్ట, వినూత్న బహుమతులన్నీ ఒకేచోట లభ్యం. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, కన్‌ఫెక్షనరీ, మిఠాయిలు, ఇంకా కుక్‌వేర్, హోమ్ డెకర్, బెడ్ షీట్స్‌తో సహా గృహోపకరణాలు, ఇంకా మరెన్నో వాల్ మార్ట్ సొంత బ్రాండ్లు అయిన గ్రేట్ వాల్యూ, మెంబర్స్ మార్క్, రైట్ బైఆన్ నుంచి ఉత్తేజ భరిత శ్రేణి. సభ్యులు ఎన్నో రకాలుగా షాపింగ్ చేయవచ్చు - స్టోర్ లో, www.bestprice.in ఇ-కామర్స్ సైట్ పై, బెస్ట్ ప్రైస్ యాప్ పై మరియు 1800-3010-1911కు కాల్ చేయడం ద్వారా దీపావళి మర్కండైజ్‌కు సంబంధించి ప్రత్యేక ఆర్డర్లు 200 కి.మీ. దూరం దాకా డెలివరీ చేయబడుతాయని వాల్ మార్ట్ యాజమాన్యం పేర్కొంది.

దీపావళి సందర్భంగా వాల్ మార్ట్ ఇండియా తన సభ్యులకు ఉత్తేజ భరిత శ్రేణిలో దేశీయంగా అభివృద్ధి చేయబడిన అధిక నాణ్యత కలిగిన వస్తువును అందించనుంది. బెస్ట్ ప్రైస్ మోడర్న్ హోల్ సేల్ స్టోర్స్‌లో ఇవి లభ్యమవుతాయి. వ్యాపారభాగస్వాములు, సిబ్బంది, క్లయింటకు సౌకర్యవంతంగా, వినూత్నంగా ఉండే ఎన్నో రకాల వస్తువు లను మరియు స్మార్ట్ పరిష్కారాలతో బెస్ట్ ప్రైస్ స్టోర్స్ అనేవి పండుగ ఆనందాలకు నిలయంగా మారాయి. చాక్‌లెట్స్ నుంచి డ్రై ఫ్రూట్ బాక్స్‌లు, ఎలక్ట్రానిక్స్ నుంచి గృహోపయోగల వస్తువు, సెలెబ్రేషన్ ప్యాక్ ల నుంచి కార్పొరేట్ బహుమతుల దాకా, ఇంకా మరెన్నెంటినో సభ్యులు ఎంచుకోవచ్చు. వాల్ మార్ట్ సొంత బ్రాండ్లు అయిన గ్రేట్ వాల్యూ, మెంబర్స్ మార్క్, రైట్ బై, ఆన్ నుంచి ఉద్వేగభరిత శ్రేణి మరియు క్లాసిక్, సూపర్, ప్రీమియం, గ్రాండ్, రాయల్, డైమండ్, ప్లాటినం విభాగాల్లో ఎన్నో నూతన మరియు వైవిధ్య ఉత్పత్తులు వైబ్రంట్, అత్యున్నతస్థాయి నాణ్యతతో లభిస్తాయి. సభ్యుల అవసరాలకు అనుగుణంగా ఈ ఉత్పత్తులు తీర్చిదిద్దబడ్డాయి. డ్రైఫ్రూట్, లడ్డూ ప్యాక్స్, సోన్ పాపడి, కుక్ వేర్, ఎంబోజ్డ్ గ్లాస్ మగ్స్, కాఫీ మగ్స్, ఫ్లీస్ బ్లాంకెట్స్ వంటి ఆహారం మరియు ఆహారేతర పదార్థాలు ఇందులో ఉన్నాయి. పండుగ సీజన్ సందర్భంగా మార్కెట్లో లభ్యం కానటువంటి ప్యాక్, ధర, నాణ్యత కాంబినే షన్ వంటి వాటిపరంగా సభ్యుల యొక్క అవసరాల అంతరాలను వాల్ మార్ట్ సొంత బ్రాండు తీర్చగలుగు తాయి. సభ్యులకు స్థానిక ఎంఎస్ఎంఇ సరఫరా భాగస్వాముల నుంచి సేకరించిన విస్తృత శ్రేణి ఉత్పాదనలను, తెలివైన పరిష్కారాలను అందించేందుకు గాను కంపెనీ ఎప్పు డూ వినూత్నత, స్థానిక సోర్సింగ్ మరియు ఉత్పాదకత అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి పెడుతోంది. కుర్జా, కుండలి, జైపూర్, మొరాదాబాద్, సహరాన్ పూర్, వాజీపూర్, పానిపట్, షోలాపూర్, అహ్మదాబాద్ లాంటి ప్రాంతాల్లో అభివృద్ధి చేయబడిన వస్తువులను సభ్యులు ఎంతగానో ప్రశంసిస్తున్నారు. వాల్‌మార్ట్ ఇండియా ప్రెసిడెంట్, సీఈఓ క్రిష్ అయ్యర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సభ్యులు, సరఫరా దారులు, రైతు, సిబ్బంది మరియు సమాజానికి సంబంధించి మేము తీసుకునే చర్య ద్వారా షేర్డ్ వాల్యూ రూపొందించడానికి వాల్ మార్ట్ ఇండియాలో మేము కట్టుబడి ఉన్నాం. వైవిధ్యభరిత మర్కండైజ్ సహ తయా రీకి గాను ఈ దీపావళికి గాను మేము ఎంఎస్ఎంఇలు మరియు స్థానిక తయారీదారులతో మరియు మహిళ సొంతమైన వ్యాపార సంస్థతో ఎంతో సన్నిహితంగా కలసి పని చేశాం. తద్వారా స్థానిక తయారీదారులకు సగ ర్వంగా మద్దతును అందించాం. బహుమతులు, ఇతర ఎక్స్‌క్లూజివ్ ఉత్పత్తులతో పాటుగా దేశీయ ఉత్పాద నను తిరుగులేని ధరకు అందించడం మా సభ్యులను ఇప్పటికే ఆనందింపజేస్తోంది. కిరాణాలు / రీసెల్లర్స్, హోట ల్స్, రెస్టారెంట్స్, కేటరర్స్, కార్యాయాలు, సంస్థ మా సభ్యులుగా ఉన్నాయి. ప్రతి ఒక్కరికి కూడా వివిధ ధరల వద్ద మేము రకరకా వస్తువును కలిగి ఉన్నందున, ఎప్పటిలా ఇప్పుడు కూడా మా వద్ద లభించే బహుమతి వస్తువులు ఎంతో సందడి చేస్తున్నాయి. దూర ప్రాం తాల్లో సభ్యుల నుంచి లభిస్తున్న ప్రోత్సాహం, ప్రశంసలు ఈ ఏడాది కూడా మమ్మల్ని దీపావళి స్పెషల్ మర్కం డైజ్ ను 200 కి.మీ. దూరం దాకా డెలివరీ చేసేందుకు ప్రోత్సహిస్తున్నాయి. విశిష్టంగా, వైవిధ్యభరితంగా ఉంటూ తక్కువ ధర మరియు సౌలభ్యం మిళితమై, ఎనేబ్లింగ్ బిజినెసెస్ టు ప్రాస్పర్....ఎవ్రీ సింగిల్ మెంబర్ అనే ఆశయం మేరకు నడుచుకుంటున్నాం. నాణ్యత, ఎక్స్‌క్లూజివిటీ, ధర మరియు విశిష్టత పరంగా అత్యుత్తమ పరిష్కారాలతో మేము మా సభ్యుకు సేవలందిస్తున్నాం.మా ఒమ్ని చానల్ షాపింగ్ ఈ పండుగ సీజన్ సందర్భంగా మా సభ్యులకు మరింత విలువను, సౌలభ్యాన్ని అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాం. గత 12 నెలల్లో మేము మరింతగా విస్తరించాం. 7 నూతన బెస్ట్ ప్రైస్ క్యాష్ బ క్యారీ స్టోర్స్ ను నెలకొల్పాం! దేశంలో మా ఉనికి విస్తరించుకుంటున్న కొద్దీ మా సభ్యులు, రైతులు, చిన్న సరఫరాదారులు మరియు మొత్తం మీద కమ్యూనిటీకి షేర్డ్ వాల్యూను సృష్టించడాన్ని కొనసాగించే అవకాశం పొందడం మాకెంతోఆనందదాయకం. ప్రజల డబ్బును ఆదా చేయాలని, తద్వారా వారు మేము అందించే ప్రతిరోజూ తక్కువ ధరలు అనే వాల్యూ ప్రపోజిషన్ వాల్ మార్ట్ ఆశయానికి అనుగుణంగా నడిచే అవకాశాన్ని కూడా మేము పొందాం. ఇది మా సభ్యులకు తక్కువ ధరకు విక్రయించేందుకు వీలు కల్పిస్తుంది.

తద్వారా అంతిమ వినియోగదారులకు ఆదాను అందించినట్లవుతుంది అని అన్నారు.

## జర్నలిస్టును పాశవికంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



గోపాలపట్నం : తూర్పు గోదావరి జిల్లా తునిలో పాత్రికేయుడు సత్యనారాయణ దారుణ హత్యను నిరసిస్తూ గోపాలపట్నం పెట్రోల్ బంక్ కూడలిలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేసన్ పెందుర్తి యూనిట్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కొవ్వొత్తులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ సత్యనారాయణను అత్యంత పాశవికంగా హత్య చేసిన నిందితులను తక్షణమే గుర్తించి వారికి కఠినమైన శిక్ష పడేలా చూడాలన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్న పాత్రికేయులకు ఉద్యోగ భద్రతతో పాటు జీవిత భద్రత కూడా కొరవడిందని పలువురు పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఇకపై కాలేజీల్లో మొబైల్స్ నిషేధం

లక్నో : ఇటీవలి కాలంలో చాలా మంది విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారుతన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మొబైల్ ఫోన్ల వాడకంపై కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని కాలేజ్‌లు, యూనివర్సిటీల్లో మొబైల్ ఫోన్ల వాడకంపై నిషేధం విధిస్తున్నట్టు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ గురువారం సర్క్యులర్ జారీచేసింది. క్లాస్‌లు జరుతున్న సమయంలో చాలా మంది విద్యార్థులు మొబైల్ ఫోన్లపై దృష్టి పెట్టి.. అధ్యాపకులు చెప్పే విషయాలను పట్టించుకోకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఈ నిబంధనల ప్రకారం విద్యార్థులు ఇకపై యూనివర్సిటీ, కాలేజ్‌ల్లో పరిసరాల్లో మొబైల్స్ వాడేందుకు అవకాశం ఉండదు. మరీ ముఖ్యంగా ఈ నిబంధన బోధన సిబ్బందికి కూడా వర్తించనున్నట్టు ఉన్నత విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థులు, అధ్యాపకులు తమ విలువైన సమయాన్ని ఎక్కువగా మొబైల్ ఫోన్ల వాడకానికి కేటాయిస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది.

# గీతంలో ఆస్ట్రేలియా ఎడ్యుకేషన్ ఫెయిర్



సాగర్‌నగర్ : ఆస్ట్రేలియాలోని పలు విశ్వవిద్యాలయాలు తాము అందిస్తున్న కోర్సుల వివరాలను, స్కాలర్‌షిప్‌లతో పాటు భారతీయ విద్యార్థులకు అందిస్తున్న వివిధ ఫీజు రాయితీలను తెలియ జేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను నిర్వహించాయి. కార్యక్రమాన్ని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభిస్తూ అంతర్జాతీయ నైపుణ్యాలకు విదేశీ విద్యాలయాలు అనుకూలమైనవని అయితే విద్యాలయాల ఎంపికలో భారతీయ విద్యార్థులు అన్ని అంశాలను పరిశీలించిన మీదటే ప్రవేశం పొందాలని సూచించారు. గీతం సహితం విదేశీ ప్రవేశం పొందాలని సూచించారు. గీతం సహితం విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి వివిధ దేశాలలో జరిగే ఎడ్యుకేషన్ ఫెయిర్‌లలో పాల్గొంటోందని తెలిపారు. విదేశీ విద్యా సంస్థలతో సంయుక్త ఒప్పందాల ద్వారా గీతం విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించడంతో పాటు స్టూడెంట్ ఎక్సెంజ్ ని ప్రోత్సహిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో ఐడిపి ఎడ్యూకేషన్ సంస్థ విశాఖ అధిపతి సెంథిల్ నాధన్ కమలనాధన్ పాల్గొని ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాలు అందిస్తున్న కోర్సులను తెలియజేశారు. గీతం విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, సహయి డైరక్టర్ ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడ్యూకేషన్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులకు నిర్వహకులు సందేహల నివృత్తి చేశారు.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలుకు చర్యలు

విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అన్ని నగరాలు, పట్టణాలలో మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ నూటికి నూరు శాతం అమలు పరచడం ద్వారా, 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి జారీ చేయబడిన మార్గదర్శకాల ద్వారా జి.వి.ఎం.సి. 4 ప్రధాన పౌర సేవలైన నీటిసరఫరా మురుగునీటి నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ వరద నీటి కాలువలు మొదలగు వాటిలో 2018-19 ఆర్థిక సంవత్సరంనకు కాగా ప్రస్తుత పరిస్థితి, 2018-19 నుండి 2019-20 ఆర్థిక సంవత్సరాంతంనకు సాధించిన ప్రామాణిక లక్ష్యాలను రూపొందించినట్లు జి.వి.ఎం.సి. కమిషనర్ డా॥ జి. సృజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సదరు ప్రామాణిక లక్ష్యాలను జి.వి.ఎం.సి 2019-2020 ఆర్థిక సంవత్సరాంతమునకు జిల్లా గెజిట్ నెంబరు 41/2019 ఆమోదం పొందినట్లు ప్రజలకు తెలియజేయడానికి పత్రికా ప్రకటన జారీ చేసినట్లు వెల్లడించారు.

# జి.వి.ఎం.సి. టైపిస్ట్ సర్వీస్ నుండి తొలగింపు

విశాఖపట్నం : జి.వి.ఎం.సిలో టైపిస్ట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కుమారి పి.మాధవి 13-01-2008వ తేదీ నుండి అధికారుల అనుమతి లేకుండా సెలవు పెట్టి, విధులకు గైర్హాజరు అయినందున సిసిఏ రూల్స్ 1991 ప్రకారం ఆమెను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు తయారు చేసి ఆమె సర్వీస్‌లో ఉండగా ఇచ్చిన చిరునామా చైతన్యపురి, దిల్‌షుక్ నగర్, హైదరాబాద్‌నకు తే.22-06-2019దీన రిజిష్టర్డ్ పోస్టులో పంపించడమైనది. తదుపరి పోస్టల్ డిపార్టుమెంట్ వారు సదరు చిరునామా నుండి ఖాళీ చేసినట్లు తెలియజేస్తూ జి.వి.ఎం.సి. వారికి 29-06-2019న త్రిప్పి పంపించారు. కుమారి మాధవి గారి సంబంధిత చిరునామా అందుబాటులో లేనికారణంగా, సదరు ఉత్తర్వులను నేరుగా అందజేయుటకు అవకాశం లేనందున, కుమారి పి. మాధవి టైపిస్ట్‌ను కమిషనర్ ఉత్తర్వులు 13899/2007/సి3, తే.22-02-2019 ద్వారా సర్వీస్ నుండి తొలగించినట్లు పత్రికాముఖంగా తెలియజేయడమైనట్లు జి.వి.ఎం.సి. కమిషనర్ డా॥ జి.సృజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

- రమణమూర్తిని అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి
- విశ్వవిద్యాలయానికి ఆచార్యులు ఖ్యాతిని తీసుకురావాలి



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి రమణ మూర్తికి ప్రతిష్టాత్మకమైన అసోసియేషన్ ఆఫ్ ఫార్మసూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా అవార్డు లభించింది. ఇటీవల జరిగిన సంస్థ 24వ వార్షిక సమ్మేళనంలో ఆచార్య రమణమూర్తి అవార్డును స్వీకరించారు. గురువారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అవార్డు గ్రహీత ఆచార్య రమణమూర్తిని తన కార్యాలయంలో అభినందించారు. జాతీయ స్థాయి అవార్డులను ఏయూ ఆచార్యులు సాధించడం మంచి పరిణామమన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయానికి ఖ్యాతిని ఆర్జించే విధంగా ఆచార్యులు కృషిచేయాలన్నారు.

# వెనుకబాటును జయిద్దాం.. అభివృద్ధిని సాధిద్దాం



విశాఖపట్నం : ఎపిపిఎస్సీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు రద్దు.. చారిత్రాత్మక నిర్ణయం.. నిరుద్యోగుల పాలిట వరం.. క్యాలెండర్ అమలు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం. బడుగు బలహీన వర్గాలకు వర్గాలకు నిరుద్యోగులకు అండగా ఉంటూ వారి అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతూ ఉన్న ఏకైక వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాజు గౌడ్ పేర్కొన్నారు. ఏపీపీఎస్సీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛంగా అవినీతి రహిత పేద నిరుద్యోగులకు కష్టానికి ఫలితంగా ఉద్యోగాలు వచ్చే విధంగా ఇంటర్వ్యూ వ్యవస్థని రద్దు చేసి ఎటువంటి అవినీతి లేకుండ ట్రాన్స్పరెన్సీతో ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం హర్షణీయమని అన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం జనవరిలో క్యాలెండర్ విడుదల చేస్తుండటం కూడా ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిరంతరం బడుగు బలహీన వర్గాలకు పేదలకు నిరుద్యోగులకు మంచి చెయ్యాలని మరియు వారి అభివృద్ధి కొరకు నిరంతరం సీఎం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందించదగ్గ విషయమని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత మంచి ఉద్యోగాలు తెచ్చుకునే అవకాశం ఉందని, అదే విధంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో పాలుపంచుకునే అవకాశం ఉన్నందున జగన్మోహన్ రెడ్డికి ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువత మరియు రాష్ట్ర యువత తరపున వారికి కృతజ్ఞతాభివందనలు తెలుపుకుంటున్నామన్నారు. ఆ సంస్థ అధ్యక్షులు రాజు గౌడ్ తెలిపారు. పెదవాల్తేరు లోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉత్తరాంధ్ర రాష్ట్రీయ తరుపున తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నాయుడు, మనీ, శ్రీకాంత్, మహేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలో ఉద్యోగాల నియామకాలంటూ తప్పుడు ప్రచారం

- మాజీ గవర్నర్, వీసీల సంతకాలలో ఉత్తర్వులు
- వాట్సాప్‌లలో హల్‌చల్ చేస్తున్న ఉత్తర్వుల కాపీలు
- పోలీసులకు ఫిర్యాలు చేసిన వర్సిటీ రిజిస్ట్రార్

ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఉద్యోగ నియామకాల పేరుతో తప్పుడు ప్రచారం సామాజిక మాధ్యమాలలో దర్శనమిచ్చింది. విషయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి దృష్టికి వచ్చింది. దీనితో ఆయన వాటిని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌కు ఆదేశించారు. రిజిస్ట్రార్ ఆచార్య క్రిష్ణమోహన్ మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాలు చేశారు.

వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సామాజిక మాధ్యమం వాట్సాప్‌లో రెండు లేఖలు జోరుగా ప్రచారం జరుగుతున్నట్లు గుర్తించారు. మెదటిది మాజీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, మాజీ గవర్నర్ ఇ.ఎస్.ఎల్ నరసింహన్ పేరుతో వర్సిటీలో పలువురిని ఉద్యోగాల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వాట్సాప్‌లో సంచలనంగా మారాయి. గవర్నర్, వర్సిటీ వీసీ సంతకాలతో 40 మందికి జూనియర్ అసిస్టెంట్, అటెండర్, టెక్నికల్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ హెూదాలలో ఉద్యోగాలు నియామకం జరిపినట్లు వీటిలో పేర్కొన్నారు.

అదే విధంగా హయ్యర్ ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ సెల్ చైర్పర్సన్ జి.సత్యపేరుతో మరో ఉత్తర్వులు దర్శనమిస్తున్నాయి. దీనిలో 8 మంది పేర్లతో నియామకాలు జరిపినట్లు పేర్కొన్నారు. మరో లేఖలో వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ పేరుతో మరో అసత్య లేఖ వాట్సాప్‌లో దర్శనిమస్తోంది.

వైఎస్ఆర్‌సిపికి చెందిన ఫక్కి దివాకర్ తన వాట్సాప్‌లో వచ్చిన ఈ సందేశాన్ని వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డికి తెలియజేశారు. వీటిని పరిశీలించిన వీసీ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ, రాష్ట్ర గవర్నర్ పేరును సైతం వినియోగిస్తూ అసత్యపూరితంగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాన్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. వర్సిటీపై అసత్య ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వర్సిటీ రిజిస్ట్రార్ ఫిర్యాదులో పోలీసులను కోరారు.

డెంగూ, మలేరియా వ్యాధులు వ్యాపించకుండా

# ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**జివిఎంసి కమిషనర్ డా॥ జి. సృజన**



విశాఖపట్నం: డెంగూ, మలేరియా వ్యాధులు వ్యాపించకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జి.వి.ఎం.సి. కమిషనర్ డా॥ జి.సృజన పేర్కొన్నారు. రెండవ జోన్ 14వ వార్డు నక్కవానిపాలెం, మూడవ జోన్ 20వ వార్డులో డెంగ్యూ వ్యాధి సోకిన కుటుంబాలను గురువారం ఆమె పరామర్శించారు. ప్రజలందరు అప్రమత్తతతో జాగ్రత్త వహించాలని కోరారు. ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలను మూడు రోజులకు ఒకసారి పారబోసి దోమలు ఉత్పత్తి జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. వారానికి ఒక్కసారి మలేరియా సిబ్బంది వస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. మన ఇల్లు, మన పరిసరాలు, పరిశుభ్రత ద్వారా మన ఆరోగ్యం మన చేతుల్లోనే అదేవిధంగా వ్యవహరించాలని హితవు పలికారు. ఏక్టివ్ - పాసివ్ సర్వయిలెన్స్‌ను వ్యాధి సోకిన ఇంటి పరిసరాలలో 400 మీటర్లలో స్ప్రేయింగ్, ఫాగింగ్ విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎవరైనా శానిటేషన్‌కు భంగం కలిగిస్తే జరిమాన విధించాలని పేర్కొన్నారు. అమృత్ పథకం క్రింద త్రాగునీటి పైపులకోసం త్రవ్విన గోతులను పూడ్చడం లేదని, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలపగా సంబంధిత కాంట్రాక్టర్లను హెచ్చరించాలని ఆదేశించారు.

పర్యటనలో సి.ఎం.ఓ.హెచ్. డా॥ ఎ.హేమంత్, ఇఇ వెంకటి, ఎసిపి అమ్మాజిరావు, ఎంఎంఓహెచ్ డా॥ ఎస్. జయరాం, జోనల్ కమిషనర్లు డి.శ్రీనివాస్, వెంకటరమణమూర్తి, డి.ఇ. కుమార్ రాజు, ఎ.ఇ. నాయుడు, మలేరియా సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 3000 మంది నిరుద్యోగులకు శిక్షణ

- డీఆర్‌డీఏ సీడాప్ జాబ్స్ మేనేజర్ ధర్మారావు
- శ్రీ గౌరీ గ్రంథాలయంలో జాబ్‌మేళాకు అనూహ్యస్పందన



అనకాపల్లి : త్వరలో దీన్‌ధయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన (డీడీయు-జీకెవై) పథకం 3000 వేల మంది నిరుద్యోగులకు వివిధ వృత్తి నైపుణ్యతలపై శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి-సీడాప్ జాబ్స్ మేనేజర్ వాలురౌతు ధర్మారావు తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి (డీఆర్‌డీఏ)-సీడాప్ ఆధ్వర్యంలో డి.డి.యు- జీ.కే.వై. పథకం ఉపాధి కల్పనలో భాగంగా గురువారం ఉదయం శ్రీ గౌరీ గ్రంథాలయంలో జాబ్‌మేళాలో పాల్గొన్న నిరుద్యోగులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. శిక్షణలో ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. డీడీయు-జీకెవై పథకంలో జిల్లాలో ఉన్న శిక్షణా కేంద్రాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు రంగంలో జిల్లాలోని వివిధ కంపెనీలు, సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ వివరాలను సేకరించి ఆయా పోస్టులకు అర్హులను అభ్యర్థులను ఎంపిక చేయడం ద్వారా ఉపాధి కల్పనకు జిల్లా గ్రామీణాభివృద్ధి కృషి చేస్తుందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ నాటికి 1500 మంది నిరుద్యోగులకు డీడీయు-జీకెవై పథకంలో శిక్షణ లేని ఉద్యోగాలు కల్పించామన్నారు. భవిష్యత్‌లో ప్రతి నెలా శ్రీ గౌరీ గ్రంథాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నామన్నారు. పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులు దక్కేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఈ నేపధ్యంలో నిరుద్యోగులు నిరుత్సాహ పడరాదన్నారు.

కేంద్ర ప్రభుత్వ అడిషనల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ బి.ఎస్.వి.రాజుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా ప్రైవేటు రంగంలో ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ కాలాన్ని ఖాళీగా వృధా చేసుకుంటున్నారని, ప్రైవేటు రంగంలో అనేక ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ప్రైవేటు రంగంలో అనేక ఉపాధి అవకాశాలున్నాయని, రిజర్వేషన్లు కూడా అమలు కానున్నాయన్నారు.

శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ జగన్నాథస్వామి దేవస్థానం ఛైర్మన్ దాడి ఈశ్వరరావు, టెక్నో సొల్యూషన్స్ అధినేత పి.రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి డిస్ట్రిక్ట్ ప్లేస్‌మెంట్ ట్రైనీలు ఎస్.సాయికిశోర్, డి.తిరుమలరావు, గ్రంథాలయ సభ్యులు బుద్ద జి.ఆర్.ఎస్.పి.అప్పలస్వామినాయుడు, బొడ్డేడ జగ్గఅప్పారావ, కాండ్రేగుల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు. అర్‌బిందో (పరవాడ), ఇన్‌వేరా (అచ్యుతాపురం), డెక్కన్ కెమికల్స్ (తుని) ఫార్మా కంపెనీలు ప్రతినిధులు నిరుద్యోగులను ఇంటర్వ్యూ చేసి అర్హులను ఎంపిక చేసుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌సి/19-20/034**

1. విశాఖపట్నం నావల్ డాక్‌యార్డు వద్ద ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లు ఎమ్‌వైఎస్ డిపార్టుమెంట్ యొక్క 400 టన్నుల మొబైల్ క్రేన్లు తీసుకోవటానికి రేటు కాంట్రాక్ట్ కోసం ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 2,44,200/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 21 అక్టోబరు 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **02 నవంబరు 19** (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0174/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**


# యుకె.అకౌంటింగ్ కోర్సులో గీతం విద్యార్థిని ప్రతిభ



సాగర్‌నగర్ : యుకె కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ అకౌంటింగ్ సంస్థ అసోసియేషన్ ఆఫ్ ఛార్టర్డ్ అండ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ (ఎసిసిఎ) నిర్వహించిన అంతర్జాతీయ పరీక్షలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ విద్యార్థిని మేఘన చెరుకూరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందని ఇనిస్టిట్యూట్ డైరక్టర్ వై. గౌతమ్‌రావు తెలిపారు. బికామ్ (ఆనర్స్) ఆఖరి సంవత్సరం అభ్యసిస్తున్న మేఘన ఎసిసిఎ పరీక్షలన్నింటిలోను ఉత్తీర్ణత సాధించి అంతర్జాతీయ అకౌంటెంట్ నిపుణురాలిగా సత్తాను చాటిందన్నారు. ఎసిసిఎ ఉత్తీర్ణత గల యువతీ, యువకులకు ప్రపంచంలోని 120 దేశాలలో ఎక్కడైనా ప్రముఖ సంస్థలలో పనిచేసే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. వాణిజ్యపరమైన అంశాలతో పాటు పన్నుల విధానాలు, చట్టాలు, ఆడిటింగ్, అకౌంటింగ్ రంగంలో పాటించాల్సిన విలువలు తదితర అంశాలతో ఉన్న ఎసిసిఎ పరిక్షకు హజరయ్యే విద్యార్థులకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ శిక్షణ ఇస్తోందని తెలిపారు. బికామ్ ఆనర్స్‌తో కలిపి ఇస్తున్న శిక్షణ ద్వారా విద్యార్థులు ఎసిసిఎ పరీక్షలలో వివిధ దశలలో చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారని వెల్లడించారు. కాగా ఎసిసిఎ అంతర్జాతీయ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మేఘన చెరుకూరిని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ అభినందించారు.

# ధాన్యం సేకరణ తొందరగా ప్రారంభించాలి

**జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్**



విశాఖపట్నం : జిల్లాలో రైతుల నుండి ధాన్యం సేకరణ తొందరగా ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో అధికారులు, మిల్లర్ల తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లానే ఈ ఏడాది కూడా ప్రభుత్వం ధాన్యం సేకరణ ఉంటుందని, దీనిలో పౌరసరఫరాల శాఖ, పిఎసిఎస్, ఐకెపి పాల్గొంటాయి అన్నారు. అయితే మిల్లర్ల అభ్యర్థన మేరకు వరి వేగంగా కోతకు వచ్చిన ప్రాంతాలలో ముందుగా కొనుగోలు కేంద్రాలు చేయాలని ఆదేశించారు. సేకరించిన ధాన్యం తో నాణ్యమైన బియ్యం అందించేందుకు మిల్లర్లు ఆధునిక పద్ధతులను అనుసరించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణకు తగినంతమంది సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. వారికి అవసరమైన సాంకేతిక శిక్షణ వెంటనే ప్రారంభించాలి అన్నారు. అవసరమైన తూనిక యంత్రాలు, నాణ్యత పరిశీలన యంత్రాలు, టార్పాలిన్లు, ఇంకా అవసరమైన సామగ్రిని ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు. ఏప్రిల్ నుండి రేషన్ బియ్యాన్ని వలంటీర్ల ద్వారా ఇంటింటికి పంపిణీ చేయవలసి ఉంటుందని, దానికి తగినట్లుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో నాణ్యమైన చౌక బియ్యం సరఫరా చేసేందుకు ఆసక్తి ఉన్న మిల్లర్లు బిడ్స్ వేయవలసిందిగా చెప్పారు. సేకరించిన ధాన్యాన్ని నాణ్యమైన బియ్యం గా మిల్లులో తయారు చేసేందుకు మిల్లర్లు తయారుగా ఉండాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం తరపున అందిస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో పౌరసరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ పి వెంకట రమణ, ఏ డి ఎం భాస్కర రావు, పౌరసరఫరాల అధికారులు కె.నిర్మల భాయి, ఆర్ శివ ప్రసాద్, డిఆర్డిఏ పిడి వి విశ్వేశ్వరరావు, డీసీసీబీ మేనేజర్ అశోక్ కుమార్ ఎఫ్ సి ఐ డివిజనల్ మేనేజర్ శంకర్రావు, ఎడి మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల సంస్థ, ఎఫ్సీఐ, అధికారులు జిల్లాకు చెందిన రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### గంగూలీ సారథ్యంలో కొత్తకొలువు

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)లో నూతన శకం మొదలుకాబోతున్నది. మూడేండ్లుగా బోర్డు వ్యవహారాలను నిర్వహిస్తున్న క్రికెట్ పరిపాలన కమిటీ (సీవోఏ)కి స్వస్తి పలుకుతూ భారత మాజీ కెప్టెన్ సౌరవ్‌గంగూలీ సారథ్యంలో బీసీసీఐ కొలువుదీరబోతున్నది. ప్రత్యర్థులు లేకుండానే పూర్తి ఏకపక్షరీతిలో సాగుతున్న బీసీసీఐ ఎన్నికల్లో ప్రతిష్ఠాత్మక అధ్యక్ష పదవి పీఠం కోసం ఏకైక నామినేషన్ వేసిన దాదా ఎన్నిక దాదాపు ఖాయమైంది. ఈ నెల 23న గంగూలీ అధికారికంగా బీసీసీఐ అధ్యక్ష పదవిని అలకరించబోతున్నాడు. నాయకత్వ పటిమకు తోడు, కళాత్మక బ్యాటింగ్‌తో భారత క్రికెట్‌పై తనదైన ముద్రవేసిన గంగూలీకి బీసీసీఐలో సమస్యలు స్వాగ తం పలుకుతున్నాయి. దేశవాళీ క్రికెటర్ల జీతభత్యాలను పెంచడమే తన ప్రథమ ప్రాధాన్యమని గంగూలీ చెప్పడం వెనుక అతని ఉద్దేశమేంటో స్పష్టంగా కనిపిస్తున్నది. దేశం తరఫున ఆటగాడిగా, కెప్టెన్‌గా, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌కు అధిపతిగా వ్యవహరించిన అనుభవం గంగూలీకి ఉన్న ది. మసకబారిన బీసీసీఐకి తన జట్టుతో కలిసి తిరిగి పూర్వవైభవం తీసుకొస్తానని ధీమాను ఆయన వ్యక్తంచేశారు. బీసీసీఐకి నాయకత్వం వహించడానికి గంగూలీ అన్నివిధాలా అర్హుడనడంలో ఎవరికీ అనుమానాలు లేవు. కానీ గంగూలీ బృందం ఏకగ్రీవ ఎన్నికకు ముందు జరిగిన తెరవెనుక తతంగం, కమిటీ పదవుల్లో నాయకుల బంధువులు ఉండటమే సందేహాలకు తావిస్తున్నది. సుప్రీంకోర్టు స్వయంగా చొరవ తీసుకొని కొన్ని ఏండ్ల పాటు ప్రక్షాళన కోసం ప్రయత్నించిన తర్వాత కూడా క్రికెట్ బోర్డు రాజకీయ ఊబి నుంచి బయటపడలేక పోయిందా అనే ఆందోళన మిగిలే ఉన్నది. 2013 ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ వివాదం తర్వాత తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్న బీసీసీఐలో సమూల ప్రక్షాళనకు సుప్రీంకోర్టు చొరవ చూపవలసి వచ్చింది. అప్పటివరకు ప్రపంచ క్రికెట్‌ను ఏకఛత్రాధిపత్యంతో శాసించిన భారత్‌కు ఫిక్సింగ్ వివాదం మాయని మచ్చలా మారింది. బోర్డులో పెరిగిపోయిన రాజకీయ నాయకుల ప్రాబల్యానికి తోడు అందినకాడికల్లా దోచుకుంటూ కోట్లు సంపాదించిన వారి భరతం పట్టేందుకు జస్టిస్ లోధా కమిటీని సుప్రీం నియమించింది. ఇన్నాళ్లు బోర్డును పట్టిపీడిస్తున్న సమస్యలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ లోధా సిఫారసులు చేయడం, దానికి సుప్రీం సమ్మతించడంతో ప్రక్షాళనకు మార్గం పడ్డదనే ఆశాభావం క్రికెట్ అభిమానుల్లో ఏర్పడ్డది. ఎవరైనా లోధా సిఫారసులకు అనుగుణంగా వ్యవహరించాల్సిందే అన్న సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా బోర్డులో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. అప్పటివరకు బీసీసీఐ ఏలిన దిగ్గజాలంతా తప్పుకునే పరిస్థితి ఏర్పడింది. అయితే 2017లో సిఫార్సులను అమలుచేయడంలో విఫలమైందన్న కారణంగా అనురాగ్ ఠాకూర్ నేతృత్వంలోని బీసీసీఐ కార్యవర్గాన్ని సుప్రీంకోర్టు తొలిగించింది. ఆ తర్వాత క్రికెట్ వ్యవహారాలను చూసుకునేందుకు మాజీ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) వినోద్‌రాయ్ నేతృత్వంలో క్రికె ట్ పరిపాలన కమిటీ(సీవోఏ)ను ఏర్పాటుచేసింది. అప్పటినుంచి సీవోఏ పాలనలో సాగిన బోర్డు బాధ్యతలను గంగూలీ అందుకోబోతున్నాడు. సీవోఏ నిర్ణయాలతో ఐసీసీలో ఒకింత ప్రభావాన్ని కోల్పోయిన బీసీసీఐకి పూర్వవైభవాన్ని తీసుకొస్తానని గంగూలీ ప్రకటించారు. క్రికెటర్‌గా ఆట ప్రాథమ్యాలు ఏమిటో బాగా తెలిసిన గంగూలీ అధ్యక్షుడు కాబోతుండటం బాగానే ఉన్నా దీనివెనుక జరిగిన మంత్రాంగం కూడా ఆసక్తికరమే. అప్పటివరకు పోటీలో లేని దాదా అనూహ్యంగా అధ్యక్ష పీఠాన్ని అలకరించబోతుండటం వెనుకు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కనుసన్నల్లో జరిగిన ఎన్నికల ప్రక్రియ లో ఎన్నో ఊహించని మలుపులు ఎదురయ్యాయి. మాజీ అధ్యక్షుడు శ్రీనివాసన్ తన ప్రభావా న్ని తిరిగి నిరూపించుకునే క్రమంలో బ్రిజేష్ పటేల్‌ను బరిలోకి దింపి ఎన్నికలను ఆసక్తికరంగా మార్చాడు. అయితే కొన్నిగంటల వ్యవధిలోనే కేంద్రంలోని పెద్దలు కలుగజేసుకోవడంతో పరిస్థితి మారిపోయింది.

## అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు : పుదుచ్చేరి ఐ జి



యానాం :పోలీసులు విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పుదుచ్చేరి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (Igp )సురేంద్ర కుమార్ యాదవ్ పేర్కొన్నారు .గురువారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఎస్పీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఐజి మాట్లాడుతూ గవర్నర్ కిరణ్ బేడీ యానాం మూడు రోజుల పర్యటన నేపథ్యంలో యానాం రావడం జరిగిందని ఈ పర్యటనలో భాగంగా యానాం పోలీసుల సిబ్బందిపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు నా దృష్టికి రావడం జరిగిందన్నారు . ఇటీవల యానాం కొంత మంది పోలీస్ సిబ్బంది వివిధ కేసులలో అవినీతికి పాల్పడినట్లుగా నా దృష్టికి రావడంతో విచారణలో రుజువు కావడంతో వారిపై చర్యలు తీసుకొని పుదుచ్చేరికి బదిలీ చేయడం జరిగిందని అలాంటి ఫిర్యాదులు ఈ పర్యటనలో నా దృష్టికి రావడంతో ఆశ్చర్యానికి గురై నాను అన్నారు .గ్రామీణ ప్రాంతాలలో మద్యం అమ్మకాలు ,యానాం వచ్చే పర్యటకులు ,వివిధ పనులపై వచ్చే ప్రజలను పోలీస్ సిబ్బంది ఇబ్బందులకు గురి చేసి అవినీతికి పాల్పడుతున్నారని నా దృష్టికి రావడం జరిగిందన్నారు .ఇలాంటి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానన్నారు .యానాం పట్టణములో ట్రాఫిక్ నియంత్రణ అధ్వానంగా ఉందని ,ట్రాఫిక్ పోలీసులు వాహనాలపై కేసు నమోదు చేసేటప్పుడు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటానన్నారు.

పోలీసులు అంకితభావంతో పనిచేసి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అలా కాకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసి అవినీతికి పాల్పడితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ప్రజల నుండి పోలీసు సిబ్బంది పై ఎటువంటి ఫిర్యాదులు నా దృష్టికి వచ్చినా వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటానన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



మధురవాడ, మహావిశాఖ నాలుగో వార్డ్ పరిధి మధురవాడ చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు భాగంగా గురువారం పిఎం పాలం పోలీస్ స్టేషన్ సిఐ ఎ. రవికుమార్ నేతృత్వంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోస్వచ్ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన పీఎం పాలెం పోలీస్ సిబ్బంది . పీఎం పాలెం సి.ఐ. రవి కుమార్ మాట్లాడుతూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం విద్యార్థి స్థాయి నుంచే నేర్చుకోవాలని మన ఆరోగ్యం మరియు భవిష్యత్తు బంగారు బాట వేసినట్టే నని ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఎస్వై హరికృష్ణ , జి. రవికుమార్ పోలీసు సిబ్బంది స్వచ్ఛభారత్ లో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు .

## ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ఆనందం ఉంది

***నియోజకవర్గంలో 30 వేల మంది తూర్పు కాపులకు బి సి డి లు కుల ధ్రువీకరణ పత్రాలు***

***నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వెల్లడి***



నర్సీపట్నం : నియోజకవర్గంలో ఉన్న 30 వేల మంది తూర్పు కాపులు అందరికీ బి సి డి ధ్రువ పత్రాలు ఇచ్చేందుకు ఆర్డీవో గోవిందరావు, నాలుగు మండలాల తహసీల్దార్లు అంగీకరించారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రకటించారు. గురువారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో విజయభాను విలేకరితో మాట్లాడారు. తూర్పుకాపులు వ్యక్తిగతంగా ధ్రువపత్రం తో పాటు తూర్పు కాపు కులం అని మరొక పత్రాన్ని సమర్పించాల్సి ఉందని వెల్లడించారు. ఆయనతో పాటు నాలుగు మండలాల పార్టీ నాయకులు ఉన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గంలోని తూర్పుకాపులు అందరికీ తాను ఇచ్చిన హామీ గుర్తు ఉంది అన్నారు .ఆ మేరకు ప్రత్యేకంగా నర్సీపట్నం ఆర్డీవో రోణంకి గోవిందరావు, నాలుగు మండలాల తాసిల్దార్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు .గతంలోనే కొంతమంది పొందారన్నారు .మిగతా వారు పొందే విషయంలో కొన్ని అవాంతరాలు ఏర్పడ్డాయి అన్నారు. అందువలన నియోజకవర్గంలోని 30 వేల మంది సుమారుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు చదువు, వారి ఉద్యోగాల విషయంలో ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మీడియాపై ఆంక్షలు తగదు

విజయవాడ: మీడియాపై ప్రభుత్వ ఆంక్షలు తగదని సీపీఐ నేత రామకృష్ణ హితవుపలికారు. ప్రభుత్వ వ్యతిరేక కథనాలు రాసిన పత్రికలపై, మీడియాపై కేసులు పెట్టవచ్చని సీఎం జగన్ చెప్పడం అప్రజాస్వామికమని అన్నారు.

ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, ఏబీఎన్, టీవీ5 ప్రసారాలను పునరుద్ధరించాలని, ఏపీ ఫైబర్ నెట్‌కు టీడీ శాట్ ఆదేశాలు ఇవ్వడం ప్రభుత్వానికి చెంపపెట్టని పేర్కొన్నారు. తక్షణమే కేసులు పెట్టే యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, ఏబీఎన్, టీవీ5 ప్రసారాలను పునరుద్ధరించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

## పంచాంగం

| మాసం : ఆశ్వయుజ; తిథి: పంచమి తె.4.51; రోహిణి ప.3.40; ఉ.వ.7.27ల 9.05; రా.వ.9.16ల 10.53. | శుక్రవారం 18-10-2019 |
| --- | --- |

**మేషం** : మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. కొంతమంది సూటిపోటి మాటలు పడటం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. **వృషభం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. అకాల భోజనం, ప్రశాంతత లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. **మిథునం** : మీరు చేసే పనులకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యులకు బహుమతులను అందజేస్తారు. రాబోయే కాలంలో ఖర్చులు, అవసరాలు మరింత పెరిగేందుకు ఆస్కారం ఉంది. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు సంతృప్తికరంగా సాగుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండటం మచిది. **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహు మతులను అందజేస్తారు. మధ్యవర్తిత్వం వహించుట వల్ల ఇబ్బందులను ఎదుర్కొం టారు. మీలోని శక్తిసామర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు, లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యోగస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. వాహన చోదకులకు ఆటంకాలు తప్పవు. బంధు మిత్రులతో మనస్పర్థలు తలెత్తు తాయి. చేతి వృత్తి వ్యాపారులకు లాభదాయకం. రాజకీయ రంగాల వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. మిత్రుల కారణంగా మీ కార్యక్రమాలు మార్చుకోవలసి వస్తుంది. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికమవుతాయి. సిమెంట్, ఇసుక, ఐరన్, కలప వ్యాపారులకు పురోభివృద్ధి. **ధనుస్సు** :వ్యాపారాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యం తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టే ఆస్కారం ఉంది. దైవ కార్య క్రమాలకు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యంతరరాలెదుర్కోవలసి వస్తుంది. **కుంభం** :చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. మీ జీవిత భాగస్వామి సలహా తీసుకోవడం శ్రేయస్కరం. ప్రైవేటు సంస్థలలోని వారికి ఓర్పు, నేర్పు పరీక్షా సమయం. అనవసరపు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. రుణ యత్నాలు వాయిదా పడతాయి. దూర ప్రయాణాలు విసుగు కలిగిస్తాయి. **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి. నిరుద్యోగులకు ఇంట ర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. పత్రాలకు సంబంధించిన విషయాలలో ఏకాగ్రత ముఖ్యం. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు.


## విజయసాయిరెడ్డిని కలిసిన కె కె రాజు



*వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డిని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు గురువారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గ సమస్యలపై చర్చించి అభివృద్ధి సంబంధించిన కొన్ని ప్రతిపాదనలు ఆయనకు వివరించినట్లు కె కె రాజు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.*

## అయ్యప్ప చింతనతో...

## సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతా వరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరి సమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# నేటి నుంచి నియోజకవర్గస్థాయి ఆటల పోటీలు

చోడవరం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చోడవరంలో నేటి నుంచి నియోజకవర్గస్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్. అప్పలనాయుడు తెలిపారు. 18, 19 తేదీలలో రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలలో 18న ఉషోదయ కళాశాల ఆవరణలో అండ్-14, అండర్-17 వాలీబాల్, కబడ్డీ పోటీలు స్థానిక ఉషోదయ కళాశాల ఆవరణలో జరుగుతాయన్నారు. అలాగే 19న విజ్ఞాన్ స్కూల్‌లో ఖో-ఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని క్రీడాకారులు గమనించాలని నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త లెక్కల రమేష్ తెలిపారు.

# 20న ఓల్గాకు శిఖామణి సాహితీ పురస్కార ప్రదానం

యానాం : కవిసంధ్య, సాహిత్య సాంస్కృతిక సంస్థ, యానాం సాహిత్యంలో జీవన సాఫల్య కృషికి ప్రతి ఏటా ఇచ్చే 'శిఖామణి సాహితీ పురస్కారం - 2019'కి ప్రముఖ రచయిత్రి ఓల్గా ఎంపిక అయ్యారు. అక్టోబరు 20, సా.5 గంటలకు యానాంలో గీతాభవన్‌లో జరిగే ప్రదాన సభలో పదివేల రూపాయల నగదు, జ్ఞాపిక, దుశ్శాలువతో అవార్డు ప్రదానం జరుగుతుంది. ఈ సందర్భంగా శిఖామణి కవితా సంపుటి 'యానాం కవితలు' ఆవిష్కరణ జరుగుతుంది.

అవార్డు ప్రధాన సభలో మంత్రి మల్లాడి కృష్ణారావు, డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సరస్వతీ సమ్మాన్ గ్రహీత కె. శివారెడ్డి, డా డి. విజయభాస్కర్, ఖాదర్ మొహియుద్దీన్, డావ ఆర్. సీతారాం, డా కె.ఎన్. మల్లీశ్వరి, మధునాపంతుల పాల్గొంటారు.

డా.ఆలూరి విజయలక్ష్మి, ఎల్.ఆర్. స్వామి, అదృష్టదీపక్, శాంతి నారాయణ, భూసురపల్లి వెంకటేశ్వర్లు, సన్నిధానం నరసింహశర్మ, మువ్వా శ్రీనివాసరావు, గూటం స్వామీలు 'కవిసంధ్య ప్రతిభా సత్కారం' అందుకుంటారు.

# గ్రామ వాలంటీర్లతో అనంతగిరి సబ్ ఇన్‌స్పెక్టర్ యస్ఐ సుధాకర్



అనంతగిరి : అనంతగిరి మండలంలో పోలీసుల అమర వీరుల వారోత్స వాలు సంద ర్భంగా గ్రామ వలంటీర్‌లతో సమావేశం అయ్యారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల వివరాలు తమ దృష్టికి తేవాలని, బాల్య వివా హాలు, బెల్ట్ షాపుల నిర్వహణ, నాటు సారా అమ్మకాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించిన ఎస్ఐ సుధాకర్, అలాగే నవ్యాంధ్ర ప్రదేశ్ అభి వృద్ధిలో పోలీసుల పాత్ర అనే అంశం పై పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

# పాము కాటు భాదితుని కాపాడిన సంగివలస ఎన్ఆర్ఐ వైద్యులు



భీమునిపట్నం : పాము కాటుకు గురై అపస్మారక స్థితిలో సంగివలస ఎన్ ఆర్ ఐ ఆసుపత్రిలో ఈ నెల పదిన చేర్పించిన పతివాడ వినోద్‌కుమార్ ను ఆసుపత్రి వైద్యులు అత్యంత శ్రమించి ప్రాణాపాయం నుండి కాపాడారు, బాధితుడు ఆసుపత్రి చేరుకునేసరికి చాలా ఆలస్యం కావడంతో పూర్తి గా కోమా స్థితి కి చేరుకున్నాడు దీంతో వెంటిలేటర్ సహాయంతో శ్వాస ఇవ్వవలసి వచ్చిందని ఇది ఖరీదైన వైద్యం కావడం తో బాదితుడి కుటుంబికులు అంత మొత్తం చెల్లించ లేమని వైద్యులు తో మొరపెట్టుకున్నారు దీంతో సిబ్బంది ఆసుపత్రి చైర్మన్ నీరుకొండ రాజేంద్ర ప్రసాద్‌కి విషయం తెలియజేయగా అయన వెంటనే స్పందించి అవకాశం ఉన్నంతవరకు ఆరోగ్య శ్రీ ఇచ్చిన మన హాస్పిటల్ వైపు నుండి మెరుగైన వైద్యం చేయమని ఆదేశాలు జారీ చేశారు వెంటనే అత్యంత కీలకమైన దశలో డా.సుబ్రహ్మణ్యం, డా.రామలక్ష్మి, డా.అప్పలనాయుడు, డా.కొండలరావు, మరియు సిబ్బంది కలసి చాకచక్యంగా వ్యవహరించి బాధితుడి ప్రాణాలు కాపాడారు గత ఏడు రోజుల నుండి వైద్యసహాయం పొందిన బాదితుడు గురువారం పూర్తి గా కోలుకున్నాడని వైద్యులు తెలిపారు, బాధి తుడి కుటుంబం సభ్యులు ఎన్ అర్ ఐ వైద్యులకు తాము ఋణపడి ఉన్నామని వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మండల విద్యాశాఖాధికారి రాజుపేట స్కూల్ ఆకస్మిక సందర్శన



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో

కోటవురట్ల : మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, రాజుపేటకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రసాద్ మండల విద్యాశాఖాధికారి ఆకస్మికంగా సందర్శించడం జరిగినది. మధ్యాహ్న భోజనం నిర్వహణ పరిశీలనలో భాగంగా విద్యార్థులతో సామూహిక భోజనం చేయడంతో పాటు విద్యార్థులకు మెనూ గురించి అడిగారు. మధ్యాహ్న భోజనం రుచి కరంగా ఉన్నదని సంతృప్తి వ్యక్తం చేశారు. రిజిష్టర్లు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో ప్రధానో పాధ్యాయులు షేక్ ఖాలీషా, ఉపా ధ్యాయ సిబ్బంది ఆర్. రాంబాబు, ప్రభాకర్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సన్ స్కూల్ విద్యార్థిని



భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ 2019 వారి ఆద్వర్యంలో ఈ నెల 4 నుండి 6వతేదీ వరకు రాజమండ్రి లో నిర్వహించిన అథ్లెటిక్ మూడువేల మీటర్ల నడక పోటిలో అండర్ 16 విబాగంలో సన్ స్కూల్ లో పదవతరగతి చదువుచున్న విద్యార్థిని డి అనిత శ్రీ రెండవా స్థానం కైవసం చేసుకుందని స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ తెలిపారు. వచ్చేనెల గుంటూరు లో జరగబోయే జాతీయ స్థాయి పోటీ లో పాల్గొంటుందని తెలియజేశారు.

ఈ సందర్భంగా అనిత శ్రీని కోచ్ అరుణ్‌కుమార్‌లను అబినంధించారు.

# ఈ నెల 19న ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం

## హాజరు కానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు



విశాఖపట్నం : అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ శనివారం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బుల్లయ్య కాలేజి సమీపంలో గల అంబేద్కర్ భవన్లో ఉత్తరాంధ్ర జిల్లాలు అయిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు, మేధావులతో సదస్సు, ఆత్మీయ సమ్మేళణం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర కన్వీనర్ , సీనియర్ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలు, వారి అభివృద్ధి సంక్షేమం, ప్రభుత్వ పరంగా వున్న పథకాల గురించి ప్రభుత్వంతో చర్చించి, వాటి అభివృద్ధికి అవిరళ కృషి చేయనున్నట్లు ఈ సదస్సు ఏర్పాటు చేసామని తెలిపారు.కోస్తా జిల్లాలు రాయలసీమ జిల్లాల్లో కూడా ఈ సంవత్సరంలో ఆఖరులోగా ఆ ప్రాంతాలను కూడా సందర్శించి, ప్రాంతీయ సదస్సు ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు రాజ్యాంగ పరమైన హక్కుల కోసం పోరాటం చేయడానికి నిర్ణయం తీసుకోవడానికి ఈ ప్రాంతీయ సదస్సులు ఉపయోగపడతాయని బైపా అరుణ్ కుమార్ తెలిపారు. తరువాత కాలంలో ఆంధ్రప్రదేశ్ రాజధానిలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేసి, ఆ సదస్సుకు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డిని ఆహ్వానిం చాలని, కార్యక్రమాన్ని రూపొందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఎం.పీ.లు, ఎమ్మెల్యేలు, మంత్రులను వేదికమీదకు ఆహ్వా నిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ న్యాయ వాదులంతా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.బోసుబాబు, ఎం.ఎం.కృష్ణ, రాయి శ్రీనివాస్, కుంచే మధు, కె.దేముడు, పి.వి.చలపతిరావు, మహిళా న్యాయ వాదులు, కె.వి.ఎన్.శశికళ, నాగకుమారి, శైలజ, జెస్సీరాణి, ఎల్.కన్యాకుమారి, వి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, డిబేట్ పోటీలు

భీమునిపట్నం: పోలీసుల అమరవీరుల వారోత్సవాలలో భాగంగా స్థానిక భీమిలి ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వ ర్యంలో విద్యార్థులకు వ్యాసరచన , చిత్రలేఖనం, డిబేట్ పోటీలు ఈ నెల 20 ఆదివారం ఆదర్శ హిందీ ప్రేమీ మండలి కార్యాలయం లోజరుగుతాయని ప్రేమిమండలి అద్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు తెలిపారు. వ్యాసరచన తెలుగు,హిందీ బాషలలో వ్రాయవచ్చని తెలిపారు.

# పలు ప్రాంతాల్లో చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ పర్యటన



విశాఖపట్నం : వార్డులలో, కోటవీది,కదిరిదనప్పా వీది,అంబుసరంగ్ వీది,కంటర్ బెల్ట్, దర్గా వీది, తదితర ప్రాంతాల్లో పర్యటించి వార్డు ప్రజల సమస్య లని అడిగి తెలుసుకున్నారు,ముఖ్యంగా త్రాగునీరు,పారిశుధ్యం,మురికి కాలువ పై స్లాబ్ లు, వీది లైట్స్, నేల నేల ఈస్తున్న రేషన్ సరుకుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎవరూ అమలు చేయాని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను కేవలం నాలుగు నేలల్లో అమలు చేసి రికార్డు సృష్టించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందలేదన్నరు. విశాఖ జిల్లాలో అర్హులైన అన్ని వర్గాల కుటుంబాలకు నివాస గృహాలు. ఇళ్ల స్థలాలు సమ కుర్చేందుకు ముఖ్యమంత్రి బృహత్తర పథకాన్ని అమలు చేస్తున్నరన్నరు. వార్డులో ప్రజలు తెలిపిన పిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్య టనలో జోన్ 3, అధికారులు వెంకటేశ్వరావు, గణేష్, సంతోషి తెజస్వని,సేనిటేషన్. దేవిడ్,నవీన్, మరియు వార్డ్ వైఎస్సార్. కాంగ్రెస్ పార్టీ నాయకులు.వఙ-కార్పొరేటర్.కదిరి.అప్పారావు, ఆలీఖాన్, వార్డ్. అధ్యక్షుడు. సురాడ.తాతారావు, ముత్తు సోములు,కొల్లి.సింహాచలం, హిర, కృష్ణ పాల్గొన్నారు.

# జలుమూరు విశాలాంధ్ర విలేకరిపై పేకాటరాయుళ్ల దాడి



విశాఖపట్నం : జలుమూరు విశాలాంధ్ర విలేకరిపై పేకాటరాయుళ్ల దాడి చేసి గాయపరిచారు.. ఈ రోజు ఉదయం పది గంటలకు దాడి జరిగినట్టుగా తెలుస్తోంది. వైకాపా నాయకులు దాడి చేస్తారని మూడు రోజుల క్రితమే పోలీసులకు ఫిర్యాదు చేసినా సదరు నాయకులకే వత్తాసు పలికిన ఎస్ఐ, సీఐలు. విలేకరి కర్ణ వీరుడికి తీవ్ర గాయాలు. ఇంటి గుమ్మానికి పెట్రోల్ పోసి నిప్పు అంటించిన దుండగులు. సమాచారం ఇచ్చినా ఇప్పటికీ స్పందించని పోలీసులు.... రాష్ట్ర అధ్యక్షుడు నలి ధర్మరావు ప్వేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం వి.మలేశ్వర రావు జిల్లా కార్యదర్శి చితడా అప్పలనాయుడు ాజుాబఙయ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈశ్వర రావు శ్రీనువాసరావు రాజు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గాంధీజీ సంకల్పయాత్ర- 'మదిలో బాపు'



విశాఖపట్నం : ప్లాస్టిక్ కవర్ల వాడకం మానేద్దాం! పర్యావరణాన్ని కాపాడు కుందాం అనే ఉద్దేశ్యంలో మొదలు పెట్టిన 'సంకల్ప యాత్ర' రెండవరోజు గురువారం నక్కపల్లి మండలంలో జరి గింది. దానిలో భాగంగా ప్రజలకు మరియు బాలయోగి ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలకు ప్లాస్టిక్ వాడకం వలన జరిగే దుష్పరిణామాలు గురించి మరియు మొక్కలు పెంచడం వలన జరిగే ఉపయోగాలు గురించి వివరిం చడం జరిగింది. అదే విధంగా స్కూల్లో మొక్కలు నాటడమే కాకుండా అధ్యా పకులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. అ యాత్రను మన ప్రియతమ గాంధీజీ 150వ జయంతి సందర్భంగా 150 కిలోమీటర్లు పాదయాత్ర చేయడంలో భాగంగా గురువారం నక్కపల్లిలో పాదయాత్ర కొనసాగింది. దీనంలో వివిధ జిల్లాల నుండి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 19న ఈనాం భూసమస్యలపై సమావేశం

రోలుగుంట చాలా కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న జెపి.అగ్రహారం ఈనాం భూసమస్యపై ఈ నెల 19న రోలుగుంటలో సమావేశం నిర్వహించనున్నామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే నోటీసులను జారీ చేశామన్నారు.

# పోలీసుల అమరవీరుల వారోత్సవాలలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం



భీమునిపట్నం: పోలీసుల అమర వీరుల వారోత్సవాలలో భాగంగా భీమిలి సి.ఐ జి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గవర్నమెంట్ హై స్కూల్ , సీబిఎం హై స్కూల్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థులు పాఠశాల ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా భీమునిపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసుల త్యాగాలను స్మరిస్తూ వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ. లు రాంబాబు, సంతోష్ కుమార్, పోలీసు సిబ్బంది మరియు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి పరీక్షల ప్రక్రియ పూర్తి

నాతవరం : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైయస్సార్ కంటి వెలుగు పథకంలో విద్యార్థులకు తొలి విడత పరీక్షల ప్రక్రియ పూర్తయిందని నాతవరం, గునుపూడి పిహెచ్‌సి వైద్యాధికారులు రాజేష్‌నాయుడు, ప్రసన్న సురేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి 16 వరకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారన్నారు.

# గజపతినగరంలో ఘనంగా పశుర మారమ్మ పండుగ


పసురమ్మ పుట్ట వద్దకు ఊరేగింపుగా వెళుతున్న భక్తులు

చోడవరం : మండలంలోని గజపతినగరం గ్రామంలో పశురమారమ్మ పండుగ మహెూత్సవం గురువారం భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలంతా పశురమ్మ పుట్టవరకు ఊరేగింపుగా బయలు దేరి పసుపు, కుంకుమ, కుంకుమ చీర సారె లను అమ్మవారికి సమర్పించి దూపదీప నైవేధ్యాలతో పూజలు నిర్వహించారు. అనం తరం పసురమ్మకు మొక్కులు సమర్పించి, పాడి పంటలు, పశుపక్ష్యాదులు చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనిశెట్టి రాము నాయుడు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆప్పన్నను దర్శించుకున్న నేషనల్ జుడీషియల్ పే కమిషన్ చైర్మన్ పి.వెంకటరామిరెడ్డి



సింహాచలం: సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి అప్పన్నని గురువారం రిటైర్డ్ సుప్రీమ్ కోర్టు జడ్జి మరియునేషనల్ జుడీ షియల్ పే కమిషన్ చైర్మన్ పి.వెంకట రామిరెడ్డి తదితర ప్రముఖులు దర్శించుకున్నారు. సింహగిరి చేరుకున్న వీరికి దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎం వెంకటేశ్వరరావు ఘన స్వాగతం పలికారు.

అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. కప్పస్థంభం ఆలింగనం అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# మృతురాలి కుటుంబానికి నష్ట పరిహారము అందజేత



పరవాడ: పరవాడ మండలం హస్తినాపురం గ్రామానికి చెందిన గెడ్డం రమణమ్మ ఇటీవల కరెంటు షాక్ కు గురై మరణించింది. ఈ మేరకు ఆర్.ఈ.సి.ఎస్ సంస్థ నుండి నష్ట పరిహారం గా 5లక్షలు రూపాయలు చెక్ ను మృతురాలి కుమారుడు రాజుకు గురువారము అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్ధానిక శాసన సభ్యులు అన్నం రెడ్డి అధీప్‌రాజ్ మరియు అర్ ఇసియస్ ఎమ్‌డి రామకృష్ణంరాజు హజరైవీళ్ళు చేతులు మీదుగా అందజేశారు.

మృతురాలి కుమారుడు గెడ్డంరాజుకు అర్‌ఇసియస్‌లో ఉద్యోగం కల్పిస్తామని ఎమ్మెల్యే అధీప్ మరియు ఎమ్‌డి రామకృష్ణంరాజు హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు సిరపరపు అప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పీయస్ .రాజు, అర్ ఇసియస్ పిఇ ప్రసాద్, ఏఇ శేష సాయి, మాజీఎంపిటిసి సభ్యులు కూండ్రపు సీతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్‌లో ఉన్న స్పందన అర్జీలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్

# జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష



విశాఖపట్నం : స్పందన అర్జీల పరిష్కారం లో రాష్ట్ర స్థాయి లో విశాఖ జిల్లా ప్రధమ స్థానంలో ఉందని చెప్పారు. స్పందన అర్జీలు మీ మీ శాఖల్లో పెండింగ్ లో లేకుండా చూడాలి. ఉద్యోగులకు సంబంధించి ఇంక్రిమెంట్లు, ప్రమోషన్స్ పెండింగ్ లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం మీ కార్యాలయాల్లో ఉన్న ఖాళీలను ఖచ్చితంగా తెలియజేయాలి. వీధి లైట్లు, సి. సి. రోడ్లు, తాగు నీటికి సంబందించిన సమస్యలను ఎస్ఇ, జడ్పీ సిఇఓ చూడాలి. స్పందన అర్జీలు పరిష్కరించు సమయంలో టెక్నికల్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను =ు+ూ తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. అందరు హెచ్‌ఓడీలు తమ కింది స్థాయి అధికారులతో వారం పక్షం, మాసంలో సమీక్షించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి విశ్వేశ్వరరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ రవి కుమార్, జడ్పీ సీఈవో రమణమూర్తి, డిఇఓ లింగేశ్వర్ రెడ్డి, స్టీల్ ప్లాంట్ ఉప కలెక్టర్ పద్మలత, సోషల్ వెల్ఫేర్ డిడి జయప్రకాష్ నారాయణ్, డిఎఓలు శివ ప్రసాద్, నిర్మలాభాయ్, సెట్విస్ సిఇఓ శ్రీనివాసరావు, పర్యాటక అధికారి పూర్ణిమా దేవి, డిపిఓ కృష్ణ వేణి, స్పందన సెక్షన్ పర్యవేక్షకులు బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24 నుండి సత్యదీక్షలు ప్రారంభం

- సత్యదీక్షలు సత్యదేవుని జన్మ నక్షత్రము మఖ రోజు ప్రారంభం
- సత్యదీక్షలు 27 రోజులకు ముగింపు
- మహిళలకు నవంబర్ 1 నుండి 18 రోజుల సత్యదీక్ష



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సత్యదీక్షలు ఈ నెల 24వ తేదీ నుండి ప్రారంభమై నవంబరు 20వ తేదీతో పూర్తి కానున్నాయి.అయితే సత్య దీక్షలను ప్రతీ సంవత్సరం అశ్వయుజ మాసంలో వచ్చే స్వామివారి జన్మ నక్షత్రము మఖ నక్షత్రము రోజున స్వీకరిస్తారు.మహిళలకు అయితే 18 రోజులు వెలుసుబాటు ఉంది.వీరు నవంబరు 1వ తేదీన దీక్షను స్వీకరిస్తారు. ఈ సత్య దీక్షలు ఏ దేవాలయంలో స్వీకరించినా ఇరు ముడులు మాత్రం సత్యదేవుని సన్నిధిలో మాత్రమే విరమించాలి. సత్యదీక్షపరులు పసుపు రంగు దుస్తులు మాత్రమే ధరించాలి. మగవారిని సత్యదేవ, మహిళలను సత్యవతీదేవీగా పిలవాలి. మాలలో నిత్యము సత్యదేవ నామస్మరణ పఠించాలి. సత్యదీక్షను 27 రోజులు నియమ, నిష్టలతో పాటించినట్లయితే వారి కోరిన కోర్కెలు నెర వేరుతాయని భక్తుల విశ్వాసం. సత్యదీక్షలు 1996వ సంవత్సరంలో రత్నగిరి కొండపై సత్యదేవుని సన్నిధిలో అప్పటి ఈవో జి.కృష్ణమూర్తి ప్రారంభించారు. అప్పటి నేటి వరకు నిరంతరాయంగా సత్యదీక్షలు భక్తులు స్వీకరిస్తున్నారు.

### మత్స్యకారులకు సాయం పెంచినందుకు

# జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



భీమునిపట్నం: సముద్రంలో చేపలవేట విరామ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచినందుకు మత్స్యకార నాయకులు గురువారం స్ధానిక గోస్తని సాగర సంగం వద్ద మత్స్యకారులు, వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కృతజ్ఞత పూర్వకంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాసరావు ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసారు. . ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్. పార్టీ టౌన్ జనరల్ సెక్రటరీ అల్లిపిల్లి.నర్సింగరావు మాట్లాడుతూ ప్రతీ ఏటా రెండు నెలల పాటు వేటకు వెళ్ళని మత్స్యకారులకు గతంలో నాలుగు వేల రూపాయలు ఇచ్చే వారని , దానిని పదివేల రూపాయలు పెంచినట్లు మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. మాజీ సర్పంచ్ దౌలపిల్లి.కొండబాబు మాట్లాడుతూ తెప్పలకు కుడా డిజిల్ సబ్సిడీ వర్తించేటట్లు చేయడము గొప్ప ఆలోచనగా కొనియాడారు. బి సి సెల్ అద్యక్షులు వాసుపల్లి కొండబాబు మాట్లాడుతూ అనుకున్న మాట ప్రకారం మాట తప్పని మడమ తిప్పని నాయకుడుగా మత్స్యకారుల మనసులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థానం పొందారని అన్నారు. అదే విధంగా హిందూ ధర్మ పరిరక్ష సమితి కన్వీనర్ మత్స్యకార నాయకులు మైలపల్లి షణ్ముఖ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వము 4 నెలలో కాల పరిమితి పూర్తి అవుతుందనగా, ప్రజలను మభ్య పెట్టి పనులు చేయగా వై.ఎస్.ఆర్ పార్టీ వచ్చిన 4 నెలలకు చేసిన వాగ్ధనాలని అమలు చేయడము మత్స్యకారుల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కి మత్స్యకారుల మానస పుత్రులు మంత్రివర్యులు మోపిదేవి.వెంకటరమణ కి చెల్లిందని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మత్స్యకారులు అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణ రావు, జి.వి.రమణ, పాసి. స్వర్ణలత, ఎల్లపు సత్యారావు, వాసుపల్లి నల్లబాబు, సొసైటీ అద్యక్షులు పుక్కల్ల. అమ్మోరు, కార్యదర్శి పీరుపల్లి రమేష్, అక్కరమాని మంగరాజు, వేణురాజు, బి.ఆర్.బి నాయుడు, రాంసూరప్పడు, పి. ఎర్రయ్యరెడ్డి, కాసారపు ఎల్లాజి, అల్లిపిల్లి కోదండ, చెల్లూరి. గౌరినాయుడు, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బొండా నరసింహ మూర్తి , మత్స్య కార నాయుకులు వార్డ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సత్యనారాయణ హత్య అత్యంత హేయం

- ఖండిస్తున్న యానాం ప్రెస్‌క్లబ్ సభ్యులు -నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



యానాం : తుని ఆంధ్రజ్యోతి రూరల్ విలేకరి, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కాతా సత్యనారాయణ హత్య దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ చర్యను యానాం ప్రెస్ క్లబ్‌లు తీవ్రంగా ఖండిస్తోన్నాయి. నిందితులను పోలీస్ లు తక్షణం గుర్తించి అరెస్ట్ చేయాలని ప్రెస్ క్లబ్ లో ప్రతినిధిలు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వాదులంతా జర్నలిస్ట్ సత్యనారాయణ హత్యను ఖండిం చాలని పిలుపునిచ్చారు. సత్యనారాయణ మృతి వార్త పాత్రికేయ లోకాన్ని కలచివేస్తోంది. హత్యల ద్వారా పాత్రికేయుల గొంతు నొక్కాలని చేస్తే మరింత పట్టుదలతో పాత్రి కేయులు ప్రజాస్వామ్యంలో తమ కర్తవ్యాన్ని నెరవేర్చుతూ ముందుకు సాగుతారని స్పష్టం చేస్తున్నాం. సత్యనారాయణ కుటుంబానికి యానాం ప్రెస్ క్లబ్ లు తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం... కార్యక్రమంలో యానాం ఎబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధి విత్తనాల వెంకటేశ్వరరావు, యానాం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు దున్నా చక్రవర్తి, కెత శివశేషుబాబూ, లంక వెంకన్న బాబు, దడల రత్నా ప్రసాద్, పొనుగుమట్ల అశోక్ కుమార్, నేదునూరి జార్జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను శరవేగంగా నెరవేర్చడంపై సీఎం జగన్ దృష్టి సారించారు :కొయ్య ప్రసాద్ రెడ్డి



విశాఖపట్నం : నిర్ణయాలపై నాన్చుడు ధోరణి, సాగదీత లేకుండా ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను శరవేగంగా నెరవేర్చడంపై దృష్టి సారించారని వైసిపి రాష్ట్ర అదికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం మద్దిలపాలెం దరి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత నిర్వహించిన తొలి మంత్రివర్గ సమావేశంలోనే 80 శాతం హామీల అమలుకు ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేయడం తెలిసిందే. మిగిలిన 20 శాతం హామీలను కూడా అమలు చేయడమే లక్ష్యంగా చేనేత, మత్స్య కారుల కుటుంబాలకు ఆర్థిక సాయం సహా పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. రాష్ట్రంలోని 4.84 కోట్ల మంది ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరాకు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్, రైతులకు ఉచితంగా బోర్ల కోసం 200 బోరు డ్రిల్లింగ్ మిషన్లు కొనుగోలు చేయాలని నిర్ణయించారు అని స్పష్టం చేశారు రాష్ట్రంలోని 13 జిల్లాల్లో రక్షిత తాగునీటి సరఫరా కోసం వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.అని తలియజేశారు.

ప్రతి గ్రామానికి, ఆవాసానికి రక్షిత తాగునీరు సరఫరా చేస్తారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు, నాబార్డు, విదేశీ ఆర్థిక సహాయ సంస్థలు, పీపీపీ, హైబ్రీడ్ యాన్యుటీ మోడల్‌లో నిధుల సమీకరణకు ఆమోదం తెలిపింది అని డ్రింకింగ్ వాటర్ సరఫరా కార్పొరేషన్ ఆధ్వర్యంలో వాటర్ గ్రిడ్ చేపట్టి 4.84 కోట్ల మంది ప్రజలకు రక్షిత తాగునీరు అందించనున్నారు.అని తెలియజేశారు. చేనేత కుటుంబాలకు ఏటా రూ.24 వేల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. అని స్పష్టం చేశారు వైఎస్సార్ నేతన్న నేస్తం పేరుతో మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.24 వేల చొప్పున అందించనున్నారు. అక్టోబర్ నెలాఖరు కల్లా రీ వెరిఫికేషన్ పూర్తి చేసి లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల వద్ద ప్రదర్శిస్తారు. డిసెంబర్ 21వ తేదీ నుంచి వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేస్తారు అని తలియజేశారు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న డిస్కంలకు ఊరటనిచ్చేందుకు రూ.4,741 కోట్ల విలువైన బాండ్ల జారీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ఈ మేరకు అనుమతి ఇచ్చారు. ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సీఎఫ్‌వో, కంపెనీ సెక్రటరీల నియామకానికి కూడా ఆమోదం లభించింది.మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.1,000 నుంచి రూ.3,000కు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనివల్ల 89,296 మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. పెంపుతో రూ.211.91 కోట్ల వ్యయం కానుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం , రాష్ట్ర అదనపు కార్యదర్శి పక్కి దివాకర్ , జి.రవి రెడ్డి , పార్టీ ముఖ్య నాయకులు సతీష్ వర్మ , నగర ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివ రామకృష్ణ, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రమాదేవి తదితరాలు పాల్గొన్నారు

# ఆర్ ఎస్.ఎస్.సేవాదిన్ స్వచ్ఛత కార్యక్రమం


పాలిటెక్నిక్ కళాశాల వద్ద స్వచ్ఛ భారత్ చేపడుతున్న ఆర్.ఎస్.ఎస్, బాల కార్యకర్తలు

చోడవరం : ఆర్.ఎస్.ఎస్ సేవాదిన్ కార్యక్రమంలో భాగంగా చోడవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో స్వయం సేవక్ బాల కార్యకర్తలు ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో గల పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు.

ఈ కార్య క్రమంలో బాల కార్యకర్తలు దినేష్,హరి, కిశోర్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులు ఉంటే తెలియపర్చండి

మాకవరపాలెం : గ్రామాల్లో నిర్వహించే గ్రామసభలో అనర్హులైన ఇళ్ల లబ్ధిదారులు ఉంటే తెలియజేయాలని మాకవరపాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజి తెలిపారు. ఇళ్ల స్థలాల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి గురువారం ఎన్‌ఆర్‌పేట, బూరుగుపాలెం, తూటిపాల, శెట్టిపాలెం, జి.గంగవరం గ్రామాల్లో ఇళ్ల స్థలాల అర్హుల జాబితాలతో గ్రామసభలు నిర్వహించినట్లు మాకవరపాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారు ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. ఇప్పటికే ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసిన వారిలో అర్హులు, అనర్హుల జాబితాలను సిద్ధం చేశామన్నారు. వీటితో గ్రామాల వారీగా సభలు ఏర్పాటు చేసి అభ్యంతరాలను స్వీకరిస్తున్నామన్నారు. అనర్హులకు స్థలాలు మంజూరైతే వాటిని తొలగిసామన్నారు. అలాగే అర్హులు ఉంటే వారిని నుంచి మరలా దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఈ నెల 20వరకు ఈ గ్రామసభలు ఉంటాయన్నారు.

# అనకాపల్లిలో కధం తొక్కిన పాత్రికేయులు



అనకాపల్లి: అనకాపల్లిలో పాత్రికేయులు కధం తొక్కారు. అనకాపల్లి జర్నలిస్టు ఫోరం (ఏజెఎఫ్ )ఆద్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాత్రికేయులతో పాటు, అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొని నిరసన తెలిపారు. ముందుగా పెద్ద సంఖ్యలో ఆర్డీవో కార్యాలయం వద్ద చేరుకున్న పాత్రికేయులు ముఖద్వారం వద్ద భైటాయించి, నినాదాలతో హెూరెత్తించారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని మృతి చెందిన సత్యనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేసారు. ఈసందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ స్వేచ్ఛగా పాత్రికేయులు తమ విధులను నిర్వహించే పరిస్తితులు రాష్ట్రంలో కానరావడంలేదన్నారు. బాహటంగా నడిరోడ్డుపై ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు సత్యనారాయణను అతిదారుణంగా నరికి చంపడం పత్రికా స్వేచ్చను పూర్తిగా హరించిడమే అన్నారు. తనకు కొందరినుంచి ప్రాణ హాని ఉందని నెల రోజులు ముందుగా పోలీసులకు మృతుడు సత్యనారాయణ ఫిర్యాదు చేసిన ఆయనపై దాడి జరగడం దారుణమైన చర్య అన్నారు. అనంతరం ఆర్డీవో సీతారాంకు వినతిపత్రం అందించారు. అనంతరం అక్కడ నుంచి నెహ్రుచౌక్ వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. పాత్రికేయులు చేపట్టిన ఈ కార్యక్రమానికి అఖిలపక్ష నాయకులు హాజరై సంఘీభావం తెలిపి ప్రసంగాలు చేసారు. నిజాన్ని నిర్భయంగా రాసే పాత్రికేయులపై జరుగుతున్న ఈ దాడులపై ప్రభుత్వం దృష్టిసారించి చర్యలు తీసుకోకపోతే ఇందుకు బారీ మూల్యాన్ని చెల్లించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు భీమరశెట్టి వెంకటేష్, దాడి వెంకటరావు, పి. సత్యనారాయణ, విల్లూరి రాముడు, భాషా, బి. కొండలరావు, పి. రాజా, పెంటకోట సురేష్, రామకృష్ణ, శ్రీనివాస్‌తోపాటు సిపిఐ జిల్లా నాయకులు, వైఎన్ భద్రం, మళ్ల మాదవరావు, దొరబాబు, కాంగ్రెస్ నాయకులు ఎగ్గాడ భాస్కరరావు, ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు కొణతాల హరినాధబాబు, ప్రజారాజకీయవేదిక కన్వీనర్ కనిశెట్టిసురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అగనంపూడిలో జాతీయ స్దాయి క్రీడా మైదానం



అనకాపల్లి: అగనంపూడి జాతీయ స్దాయి క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి ప్రకటించారు. పట్టణంలో గురువారం జార్జిక్లబ్ ఆవరణలో టేబుల్ టెన్నీస్ అకాడమి ఆద్వర్యంలో అండర్ టేబుల్ టెన్నీస్ ఎంపిక కార్యక్రమం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. పిల్లలో ఆసక్తి ఉన్న, క్రీడాలు నైపుణ్యం వెలికి తీసే విదంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పట్టణంలో ఎన్టీఆర్ గ్రౌండ్ మాదిరిగానే అగనంపూడిలో కూడా అన్ని వసతులతో క్రీడా మైదనం ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యతో పాటు క్రీడలకు ప్రబుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతీ విద్యార్ధిని, విద్యార్ధి క్రీడల ద్వారా ఎంతో మేలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. శారీరక మానసిక ఒడిదుడుకులు ఎదుర్కొనే శక్తి క్రీడలకు లభిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్దులు క్రీడలలో రాణించేందుకు ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తాయని గుర్తుచేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారద్యంలో ప్రబుత్వం విద్యార్దులకు ఒత్తిడి లేని విద్యను అందించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించిందన్నారు. అందుకే ప్రతీ శనివారం నో బ్యాగ్ డే ప్రకటించిందని చెప్పారు. అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాధ్‌తో సమన్వయంతో పనిచేసి అన్ని రంగాలలో అనకాపల్లిని అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాడం జరుగుతుందన్నారు.

ముందుగా టేబుల్ టెన్నీస్‌ను విద్యార్దులతో కలిసి కొంత సేపు ఆడారు. విద్యార్దుల ప్రదర్సనలకు తిలకించారు. ఈ కార్యక్రమంలో దంతులూరి దిలీప్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, యువజన నాయకులు జాజుల రమేష్, కాంద్రేగుల కృష్ణ అప్పారావు, పాలమరశెట్టి మురళీ, పాలమరశెట్టి నాయుడు, క్లబ్ సభ్యులు, విద్యార్ధిని, విద్యార్దులు శిక్షకులు టెన్నీస్ అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్చక శిక్షణ అకాడమీ డైరెక్టర్‌గా శారదా పీఠం కృష్ణశర్మ



కాకినాడ : ఆంధ్ర ప్రదేశ్ అర్చక శిక్షణ అకాడమీ నూతన డైరెక్టర్‌గా విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి అనుంగు శిష్యుడు,వేద వేదాంగ పండితుడు ఏ వి.ఎం. కామేశ్వర రావు (కృష్ణశర్మ) ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. కృష్ణశర్మ శారదపీఠానికి విశేష సేవలు అందిస్తున్నారు.స్వామి స్వరూపానంద, స్వామి స్వాత్మానందేంద్రలకు ప్రధాన అనుచరుడిగా పని చేస్తున్నారు.అన్ని అర్హతలు గల కృష్ణ శర్మ అర్చక శిక్షణ అకాడమీ డైరెక్టర్‌గా నియమితులు కావడం పట్ల బ్రాహ్మణ, అర్చక,పురోహిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు సాయినాథ్ శర్మ, అధికార ప్రతినిధి సాంబశివరావు, ఆర్ బి ఎఫ్ జిల్లా కీలక ప్రతినిధులు అల్లంరాజు బాబీ, ఖండవల్లి సుందర శేషావతారం, అయినవిల్లి సూర్యనారాయణ మూర్తి, తదితరులు గురువారం సమావేశమై కృష్ణశర్మ నియామకం పట్లహర్షంవ్యక్తంచేశారు. అర్చక శిక్షణకు కృష్ణ శర్మ సరైన ప్రతినిధి అన్నారు. కృష్ణశర్మను నియమించడం ద్వారా ముఖ్యమంత్రి శారదా పీఠానికి సముచిత స్థానం కల్పించారన్నారు. కృష్ణ శర్మ నేతృత్వంలో దేవాదాయ శాఖ అర్చకులు మరింత సంస్కృతి,సంప్రదాయాలు, ఆలయ పూజాదికాలు నిష్ణావుతులు అవుతారని అభినందించారు. కృష్ణశర్మకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురోహిత, అర్చక, బ్రాహ్మణ, ఆర్‌బిఎఫ్ సంఘాల ప్రతినిధులు చక్రవర్తుల వేణు, గోవర్ధనం శేషాచార్యులు, ఖండవల్లి హనుమంతరావు, అంగర వంశి,పెద్దింటి గోపాలకృష్ణ, పాల శంకరరావు,చాగంటిపాటి అబ్బు, వడ్డాది సత్తిబాబు,చీమలకొండ వెంకట రమణ మూర్తి, చిట్టావజ్జల నాగ సుబ్రహ్మణ్య శ్రీనివాస్, పొన్నలూరి కిరణ్ కుమార్, మంగళంపల్లి వరలక్ష్మి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.అర్చక సంక్షేమానికి కృష్ణశర్మ కృషి చేయాలని కోరారు.

# ఇచ్చిన హామీలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్



అమలాపురం: ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బొంతు గోవిందు శెట్టి పేర్కొన్నారు. ఇందుపల్లి గ్రామ సచివాలయంలో మొదటి సారిగా గ్రామసభను సెక్రటరీ వెంకటేశ్వరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశవదాసు రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాంబాబు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను గ్రామసభలో తెలిపి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. గ్రామ సచివాలయంలో వాలంటీర్లుకు 450 ఇంటి స్థలానికి అప్లికేషన్లు రాగా వాటిలో 86 మందికి మాత్రమే ఇంటి స్థలాలు మంజూరయ్యాయి. ఈ గ్రామ సభలో విఆర్ఓలు రామకృష్ణ, భేతాళస్వామి, విఆర్ఎలు,వాలంటీర్లు దొమ్మేటి చంద్రశేఖర్, చొల్లంగి సతీష్, కుడుపూడి శ్రావణి, కుడుపూడి భవానీ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



3వ వార్డ్ పరిధిలో గల బిఎన్ఆర్ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. అమ్మవారి పూజ అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని కొంతసేపు వడ్డించారు. కార్యక్రమం నిర్వహకులు లో ముఖ్యుడు కీలపర్తి గోవింద్ ను అభినందించారు. అమ్మవారి కరుణ దయ అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మొల్లి అప్పారావు, వార్డ్ అధ్యక్షులు కనకరాజు, బసవయ్య పిట్టరెడ్డి,అప్పలనాయుడు, నరేష్, ప్రసాద్ తో పాటు రైజింగ్ స్టార్స్ యూత్ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో 5కె రన్




అనకాపల్లి: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం 5 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రింగ్ రోడ్డులో ప్రారంభమైన కార్యక్ర మాన్ని అడిషనల్ ఎస్పీ (పరిపాలన) అజిత్ విజెండ్ల ప్రారంభించారు.

కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా పాల్గొని రన్ చేశారు. ఆరోగ్యానికి రన్నింగ్ ఎంతో అవసరమని ఈ సందర్భంగా మాట్లాడిన పోలీసులు వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిఎస్పీ ప్రవీణ్ కుమార్, పట్టణ సిఐ భాస్కర్‌రావు, ట్రాఫిక్ సిఐ ప్రసాద్ , ఎస్సైలు రాము, రామక ృష్ణ , స్వామినాయుడు, స్వీటీ వైసీపీ నాయకులు ఆళ్ల నాగేశ్వరారవు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన 'శ్యామ్' విద్యార్థులు




కాకినాడ: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేతతో పాటు ఆసంస్థ విద్యార్థులు రక్తదానంచేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో పోలీస్ కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అజ్మీర్ ఆధ్వర్యంలో జరిగింది. రక్తదాన శిబిరంలో శ్యామ్ ఇన్టిట్యూట్ విద్యార్థులు సుమారు 50 మంది ఇది రక్తాన్ని దానం చేశారు. శ్యామ్ ఇన్టిట్యూట్ అధినేత గుంటూరు శ్యామ్ కూడా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన శ్యామ్ ఇన్టిట్యూట్ అధినేత విద్యార్థులను జిల్లా ఎస్పీ అభినందించారు. శ్యామ్ ఇన్టిట్యూట్ అధినేత గుంటూరి శ్యామ్ మాట్లాడుతూ ప్రతియేటా తమ సంస్థ ద్వారా అనేక మంది విద్యార్థులతో రక్తం దానం చేయడంతో పాటు పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం చేసే ప్రతి కార్యక్రమంలోనూ తమసంస్థ పాల్గొంటు ందని అని అన్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా శ్యామ్ విద్యార్థులు పాల్గొని రాష్ట్ర అభివృద్ధికి భాగస్వాములు అవుతున్నట్లు తెలిపారు.

# మోడల్ మారథాన్ రన్ ప్రారంభించిన ఎస్పీ నయీమ్ అస్మీ



కాకినాడ: పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం కాకినాడ పోలీసు గెస్ట్‌హౌస్ నుండి జిల్లా పోలీసు కార్యాలయం వరకు నిర్వహించిన మోడల్ మారథాన్ రన్ ను జిల్లా ఎస్పీ అద్నామ్ నయీమ్ అస్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అదిక సంఖ్యలో విద్యార్థులు, పోలీసు సిబ్బంది, పౌరులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమర వీరుల కుటుంబాలకు మేమంతా అండగా ఉన్నామనే మనోధైర్యాన్ని కలిగించడం హర్షించదగ్గ విషయ మన్నారు.

మారథాన్‌లో పాల్గొన్న శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థు లను, పౌరులను, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అడిషనల్ ఎస్పీ ఎస్‌వి. శ్రీధర్ రావు, ఏఆర్, అడిషనల్. ఎస్పీ.వివిస్. ప్రభాకర రావు, ఎస్బీ డిఎస్పీ మురళీ మోహన్, సిసిఎస్.డిఎస్పీ బీమారావు, ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణ, ఏఆర్ డిఎస్పీ అప్పారావు, ట్రాఫిక్ సిఐ మురళీ కృష్ణా రెడ్డి , ఎస్బీ సిఐ ఎస్.రాంబాబు, సర్పవరం,టూటౌన్, త్రీటౌన్ సిఐలు,ఎస్సైలు ,సివిల్ ఏఆర్, ఎఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.






గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ 30వార్డ్, వైర్ లెస్ కోలని, రైల్వే క్వార్టర్స్ నందు స్టైలిష్ గయ్స్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారి అన్నదానంలో పాల్గొన్నారు. మరియు ఈ అన్నదానం ప్రోగ్రాం నకు కమిటీ వారికి 73,000/- ఆర్థిక సహాయం చేసారు. ఈ ప్రోగ్రాం నకు కమిటీ సభ్యులు, దాసరి సత్యనారాయణ, రాణి, పావని మరియు టీడీపీ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# డెంగ్యూ బారిన పడకుండా చూడండి: వాసుపల్లి



విశాఖపట్నం: గురువారం స్థానిక 44వార్డు, పోస్ట్‌ఆఫీస్ వీధి, జ్ఞానాపురం నందు కంటిపాటి సత్యనారాయణ, వయస్సు 56సం గత వారం రోజుల నుంచి డెంగ్యూ జ్వరంతో కింగ్ జార్జ్ హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు.

ఈ విషయం తెలిసిన వెంటనే విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ వారి ఇంటికి వెళ్లి కుటుంభ సభ్యులకు ధైర్యం చెప్పి, డాక్టర్స్ కి ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మరియు జీవీఎంసీ సానిటరీ ఇన్స్పెక్టర్, మలేరియా వింగ్ అధికారులతో మాట్లాడి ఇటువంటి డెంగ్యూ భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రోగ్రాంనకు 44 వార్డ్ ప్రెసిడెంట్ ఈరోతి చిన్నికుమార్, ఐతి రవి బాబు, శ్రీధర్, రాజు, అన్నపూర్ణ మరియు టీడీపీ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# ఓటర్ల ధృవీకరణ కార్యక్రమం వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కె.విజయా నంద్

విశాఖపట్నం: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2020 షెడ్యూలు ప్రకారం ఓటర్ల ధృవీకరణ కార్యక్రమం వేగవంతం చేయాలని, ఈ నెల 25 వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కె.విజయా నంద్ తెలిపారు. గురువారం నాడు సచివాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పౌరులు అందరూ ఓటర్ల జాబితాలో వారి పేర్లు నమోదు కాబడినవో లేదో పరిశీలించుకోవాలని, మొబైల్ యాప్ ద్వా రా కాని, అజంజూ.ఐఅ వెబ్ సైట్ నందు కాని లేదా మీ - సేవా సెంటర్లు, ఓటర్ల నమోదు అధి కారి, సహాయ ఓటర్ల నమోదు అధికారి మరియు బూత్ లెవెల్ అధికారి వద్దగాని పరిశీలించుకోవాలని ఆయన తెలిపారు. ఇంకా ఈ విషయమై ఈ నెల 19, 20, 25 వ తేదీలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. నియోజక వర్గం యొక్క పార్టు, సెక్షన్ బౌండరీలను గుర్తించి, మ్యాపులను తయారు చేయాలని , అర్జీలు మరియు ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ఓటర్ల జాబితాలోని లాజికల్ తప్పులను సరిచేయాలని, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కు ప్రతిపాదనలను పంపించాలని కోరారు. ఈ జిల్లా సంయుక్త కలెక్టర్ లో తేటి శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలోని 36,05,800 ఓటర్లకు గాను, ఇప్పటి వరకు 40శాతం ఓటర్లు ధృవీకరణ కార్యక్రమం పూర్తి అయ్యిందని, ఈ నెల 25వ తేదీ లోపు మిగతావారిని పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ శివశంకర్ సహాయ ఓటర్ల నమోదు అధికారులు, ఎన్నికల డిటిలతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఓటర్ల ధృవీకరణ కార్యక్రమం భీమిలి నియోజక వర్గంలో 23 శాతం, గాజువాక నియోజక వర్గంలో 22 శాతం, విశాఖపట్నం తూర్పు నియోజక వర్గంలో 29 శాతం, విశాఖపట్నం ఉత్తర నియోజక వర్గంలో 31 శాతం, మాడుగులలో 34 శాతం, చోడవరంలో 35 శాతం, విశాఖపట్నం పశ్చిమలో 37 శాతం, అనకాపల్లిలో 39 శాతం, విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో 40 శాతం, పాడేరులో 43 శాతం, పెందుర్తిలో 46 శాతం, ఎలమంచిలిలో 51 శాతం, అరకులో 52 శాతం, పాయకరావు పేటలో 59 శాతం, నర్సీపట్నం నియోజకవర్గంలో 70 శాతం పూర్తయ్యినదని తెలిపారు. ఈ నెల 25వ తేదీలోగా శతశాతం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

# క్రీడారంగంలో విశాఖను అంతర్జాతీయ పటంలో నిలుపుదాం

**- క్రీడలు, పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు**



అమరావతి : రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కులమతాలు రాజకీయాలక తీతంగా క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా క్రీడారంగంలో మన రాష్ట్రాన్ని అంతర్జాతీయ పటంలో నిలపడానికి అందరం చిత్తశుద్ధితో సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర క్రీడలు, పర్యాటక సాంస్కృతిక యువజన వ్యవహారాల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ గురువారం విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నేషనల్ స్పోర్ట్స్ డెవలప్ మెంట్ కోడ్ (ఎన్ఎస్ డిఇ) అమలుపై ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్రస్థాయి క్రీడా సంఘాలతో ఏర్పాటుచేసిన ఇష్టాగోష్టి సమావేశానికి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గతంలో మన రాష్ట్రంలో క్రీడా రంగానికి ఏర్పాటుచేసుకొన్న అంతర్జాతీయ స్టేడియంలు, మౌలిక వసతులు, సదుపాయాలు అన్నీ రాష్ట్ర విభజన తరువాత హైదరాబాదులోనే ఉండిపోయాయని అయినప్పటికీ ఉన్న స్టేడియంలలోనే మౌలిక వసతులను అభివృద్ధి చేసుకొని క్రీడా రంగంలో హైదరాబాద్ కంటే మిన్నగా మన రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్రస్థాయి క్రీడా సంఘాలకు మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన నగరాల్లో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో అంతర్జాతీయ స్టేడియంలు నిర్మించడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నామని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులలో మానసికోల్లాసంతోపాటు వారికి మంచి ఆరోగ్యం సమకూరుతుందని రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని అందుకు అనుగుణంగా గతంలో పెండింగులో ఉన్న ఒకటిన్నర కోట్ల రూపాయలు విడుదల చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని ప్రైవేటు పాఠశాలలు కాలేజీలలో కూడా తప్పనిసరిగా ఆటలు ఆడించేవిధంగా చర్యలు తీసుకుంటామని కార్పొరేట్ కాలేజీలు తమ లాభాల్లో 2 శాతం క్రీడలకు కేటాయించేలా ప్రతిపాదనలు పెడతామన్నారు. అదేవిధంగా అన్ని యూనివర్శిటీలలో కూడా క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించేవిధంగా తగిన చర్యలు తీసుకోమని కోరతామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభ గల క్రీడాకారులున్నారని కులమతాలు రాజకీయాలకతీతంగా క్రీడాకారుల్ని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. శ్రీకాకుళం జిల్లా నుండి కరణం మల్లీశ్వరి లాంటి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం మనం చూశామన్నారు. విద్యలో మంచి గురువులుంటే మంచి శిష్యులుంటారని అదేవిధంగా క్రీడా రంగంలో కూడా మంచి కోలుంటే మంచి క్రీడాకారులు తయారవుతారని కాబట్టి మనం మంచి కోచ్ ల్ని తయారుచేద్దామని క్రీడా సంఘాలకు సూచించారు.

క్రీడా సంఘాలు రాజకీయాలకతీతంగా పనిచేయాలి - జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కన్నబాబు కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ క్రీడా సంఘాలలో రాజకీయాలు ఎక్కువని, అవినీతి, వివక్ష, పక్షపాతం వంటివి ఉన్నాయని ఆరోపణలు మనం వింటున్నామని అదేవిధంగా పతకం గెలిచినవారి కులమతాల గురించి గూగుల్ లో సెర్చ్ చేయడం మనం చూస్తున్నామని ఆ అపవాదుల్ని తొలగించుకొని రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారుల్ని ప్రోత్సహించడానికి అందరం చిత్తశుద్ధితో కృషి చేద్దామన్నారు. అసోసియేషన్లు పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు కూడా వెళ్ళి పనిచేయాలని ముఖ్యంగా ఆర్చరీ లాంటి క్రీడల్ని గిరిజన ప్రాంతాల్లో ప్రోత్సహించాలన్నారు. ఈ ఆరోపణపై దర్యాప్తు జరిపించాలని క్రీడా శాఖ మంత్రిని కోరారు. క్రీడాకారుల్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని క్రీడా సంఘాలు కూడా అందుకు సహకరించాని కోరారు.

క్రీడాభివృద్ధికి మంత్రి ముత్తంశెట్టి చేస్తున్న కృషి అభినందనీయం - మంత్రి పేర్ని వెంకట్రామయ్య

రాష్ట్ర సమాచార మరియు రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య మాట్లాడుతూ పిల్లలలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అందరిమీద ఉందని మంత్రి ఉద్బోధించారు.

తల్లిదండ్రులు పిల్లలలో క్రీడలపట్ల ఆసక్తిని నైపుణ్యాన్ని మరుగుపరచి కేవలం పుస్తకాలు చదువు పైనే దృష్టి మళ్ళించడం దారుణమని అన్నారు. ఇల్లు కాలినప్పుడే ఫైర్ డిపార్టుమెంట్ గుర్తొచ్చినట్లు అంతర్జాతీయ క్రీడల్లో మన వాళ్ళకు పతకం తృటిలో చేజారినప్పుడు మాత్రమే అందరూ క్రీడల గురించి చర్చించుకుంటారని తర్వాత మర్చిపోతారని క్రీడలు నిర్లక్ష్యానికి గురవ్వడం దురదృష్టకరమని అన్నారు.

ఆవిధానం మారాలని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ సంవత్సరం తక్కువ నిధులు కేటాయించినప్పటికీ ఇటువంటి ఆలోచనచేసి క్రీడల్ని ప్రోత్సహించడానికి ఆ శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేస్తున్న కృషి అభినందనీయమని వారికి తామంతా పూర్తిగా సహకరిస్తామని అన్నారు.

# ధర్మ పోరాటాలకు పుట్టినిల్లు

# విశాఖ శారదా పీఠం

- తెలంగాణతో మా పీఠానికి ప్రత్యేక అనుబంధం ఉంది
- సీఎం కేసీఆర్‌కు మాపై గురుభావన వుంది
- వారి కోరిక మేరకే తెలంగాణలో ధర్మ ప్రచారయాత్ర
- ఈ యాత్రలో భాగస్వామినయ్యేందుకే ఖమ్మం వచ్చా
- భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వామి వార్లు



ఖమ్మం (భద్రాచలం): సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో విశాఖ శారదా పీఠం ఎప్పుడూ ముందుంటుందని, ధర్మ పోరాటాలకు పుట్టినిల్లుగా విశాఖ శ్రీ శారదాపీఠం అవతరించిందని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు పేర్కొన్నారు. తెలంగాణలో ధర్మ ప్రచార యాత్రలో భాగంగా విశాఖ శ్రీ శారదాపీఠ ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి గత కొద్ది రోజుల నుండి రాష్ట్రంలోని నలుమూలలా పర్యటించి హిందూ ధర్మ ప్రచారాన్ని గావిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ధర్మ ప్రచార యాత్రకు సంఘీభావం తెలుపుతూ ఈ యాత్రలో భాగస్వామినయ్యేందుకు ఖమ్మం చేరుకున్న మహాస్వామి వారు పలు వైదిక కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు ఆశీర్వాదం చేశారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సహస్ర చండీయాగానికి మహాస్వామి వారు విచ్చేయడంతో వారికి వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణ కుంభంతో వేదపండితులు స్వాగతం పలికారు. అనంతరం మహా స్వామి వారు అభిభాషిస్తూ తెలంగాణ రాష్ట్రంతో విశాఖ శ్రీ శారదా పీఠానికి ప్రత్యేక అనుబంధముందని, ఇక్కడి ప్రజలు భక్తిభావ ప్రపత్తులతో మమ్ములను దర్శించుకోవడం ఎంతైనా ముదావహం. 10 ఉమ్మడి జిల్లాల్లో స్వాత్మానంద ధర్మ ప్రచార యాత్రను ప్రజలు అపూర్వంగా ఆదరిస్తున్నారని మహాస్వామి వారు తెలియజేశారు. ప్రధానంగా తెలంగాణ సీఎం కేసీఆర్‌కు మాపై గురుభావన కలిగి ఉన్నారని, కేసీఆర్ కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రంలో స్వాత్మానంద ధర్మప్రచార యాత్ర మొదలు పెట్టారని మహాస్వామి వారు తెలియజేశారు. ఈ ధర్మ ప్రచార యాత్రలో భాగస్వామినయ్యేందుకే ఖమ్మం వచ్చానని అన్నారు. అనంతరం భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన మహాస్వామి వారికి, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సీతారామ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల



అనంతరం స్వాములిరువురకు సీతారాముల చిత్రపటాన్ని, ప్రసాదాలను ఆలయ ఇఓ డి. సురేష్ బాబు అందించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార యాత్ర, తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త దరువు యండీ సిహెచ్ కరణ్ రెడ్డి, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రికవరీ సక్రమంగా చేయక పోతే

# ఇంటికి పంపిస్తా

**- ఐటిడి ఏ పి ఓ డికే బాలాజీ హెచ్చరిక - ప్రతీ నెల రూ. 3.70 కోట్లు రికవరీ**



పాడేరు : ఉన్నతి రుణాల రికవరీలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే వెలుగు సిబ్బందిని ఇంటికి పంపిస్తామని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డికే బాలాజీ హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం ఆయన కార్యాల యంలో వెలుగు ఎపియంలతో ఉన్నతి రుణాల రికవరీ , గ్రావిటీ పథకాల నిర్మాణాలు పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ 11 మండలాల్లో 22 వేల మంది లబ్ధిదారులకు రూ.69.87 కోట్ల రుణాలు వివిద పథకాలకు అందించామని రూ.3.70 కోట్లు మాత్రమే రికవరీ చేసారని అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రతీ నెలా రూ.3కోట్ల 70 లక్షలు రికవరీ చేయాలని ఆదేశించారు. రికవరీ చేస్తేనే రుణాలు అందిస్తామన్నారు. ఉన్నతి రుణాలు మాఫీ చేస్తారనే అసత్య

ప్రచారాలను నమ్మకుండా వెలుగు సిబ్బంది రికవరీపై చొరవ చూపాలన్నారు. ట్రైకార్ రుణాలను రైతు ఉత్పత్తి గ్రూపులకు మంజూరు చేస్తామన్నారు. గ్రూపులను గుర్తించాలని ఆదేశించారు. రికవరీలో ముంచింగ్ పుట్టు, పెదబయలు మండలా వెనుకబడి ఉన్నారని చెప్పారు. అత్యధికంగా 15 శాతం మాత్రమే ఉందన్నారు. 49 గ్రావిటీ పథకాల నిర్మాణాలు ఈనెలాఖునాటికి పూర్తి చేయాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణపు అడ్వాన్సు రూ.91.80లక్షలు

11 మండలాల్లో వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాలకు ఎం.పి.డి. ఓలకు వెలుగు మానవ అభివృద్ధి పెట్టుబడి నిధి నుండి రూ. 1కోటి 35వేలు అడ్వాన్సులు ఇచ్చామని పాడేరు ఎం.పి డి. ఓ రూ. 8లక్షల 55 వేల 200 తిరిగి చెల్లించారని, మిగిలిన 10 మండలాల ఎంపిడి ఓ లు రూ.91 లక్షల 80 వేలు చెల్లించవలసి ఉందన్నారు. సమావేశం నుంచి ఫోనులో ఎంపిడి ఓలతో మాట్లాడి తీసుకున్న అడ్వాన్సులు వెంటనే తిరిగి చెల్లించాలని ఎంపిడి ఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో వెలుగు ఎపిడి ఎం.నాగేశ్వరరావు, ఎసి కె. అన్నపూర్ణ, ఐ బి డిపి ఎం కె.ప్రభాకర్, ఫైనాన్స్ డిపి ఎం. శ్రీనివాస్ 11 మండలాల ఎపి ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీసీఐ చీఫ్‌గా దాదా.. దీదీ స్పందన

కోల్‌కతా: భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) ప్రెసిడెంట్‌గా ఎన్నిక కాబోతున్న మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రశంసల జల్లు కురిపించారు. గంగూలీ మా ఇంటి కుటుంబసభ్యుడేనంటూ ఆమె వ్యాఖ్యలు చేశారు. బీసీసీఐ అధ్యక్ష పదవికి టీమిండియా మాజీ కెప్టెన్ గంగూలీ నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఈ నేపథ్యంలో దాదా గురించి బెంగాల్ సీఎం దీదీ స్పందించారు. చిన్న వయస్సులో గంగూలీ బీసీసీఐ అధ్యక్ష పదవి అధిరోహిస్తుండటం ఆనందంగా ఉందని, ఇది బెంగాల్‌కు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. కోల్‌కతాకు చెందిన జగ్‌మోహన్ దాల్మియా బీసీసీఐ అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం సేవలు అందించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. బెంగాల్ టైగర్‌గా భారత క్రికెట్‌కు సుదీర్ఘకాలం సేవలందించిన గంగూలీ తన కెరీర్‌లో 113 టెస్టులు, 311 వన్డేలు ఆడారు.

## ఓల్డ్ స్టూడెంట్స్ నిర్వహిస్తున్న వికలాంగ పాఠశాల పట్ల సంతృప్తి

**విశాఖ యంపీ ఎంవివి సత్యనారాయణ**



విశాఖపట్నం : ఎంపి ఎంవివి సత్యనారాయణ భోగాపురంలో కొరుకొండ సైనిక్ స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ నిర్వహిస్తున్న చెవిటి, మూగ మరియు వికలాంగ పాఠశాలను సందర్శించారు. మరియు విద్యార్థులు మరియు సిబ్బందితో సంభాషించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓల్డ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలో సదుపాయాల కల్పన, ఉపాధి తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో సంతృప్తిని వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినం దించారు. పాఠశాల అభివృద్ధికి తన తోడ్పాటుని అందజేస్తానని హామీనిచ్చారు.

## మత్స్యకారుల విడుదల కోరుతూ

# కేంద్రమంత్రితో చర్చలు



విశాఖపట్నం : గురువారం వైయస్ఆర్సీపీ పార్లమెంటరీ పక్ష నాయకులు (రాజ్య సభ సభ్యులు) విజయ సాయి రెడ్డిని ఢిల్లీలో కలుసుకుని బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ అదుపులోకి తీసుకున్న విశాఖకు చెందిన అమృత మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ విజయనగరానికి చెందిన 8 మంది మత్స్యకారులు విడుదల కోసం విశాఖపట్నం, విజయనగరం జిల్లాకు చెందిన మంత్రులు పార్లమెంటు సభ్యులు ఇచ్చిన వినతిపత్రం సమర్పించడం జరిగింది. బంగ్లాదేశ్ జైల్లో ఉన్న మత్స్యకారుల విడుదల కోసం విజయసాయి రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్, ఫిషింగ్ బోట్ అమృత వాసుపల్లి రాము, డెమోక్రటిక్ ఫిషింగ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకుడు డి. పాల్, సమక్షంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో మరియు కేంద్ర హోం శాఖ అధికారులతో చర్చలు జరిపారు. వీలైనంత తొందరగా అమృత బోటు సహా మత్స్యకారులను స్వదేశానికి రప్పించేందుకు కృషి చేస్తున్నామని ఈ విషయం పై వచ్చే బుధవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బాధిత కుటుంబాలకు ప్రతినిధులతో పాటు కలిసి సమస్యను వివరించి మత్స్యకారులు విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో అన్ని రకాలుగా సహకరిస్తున్న విజయనగరం, విశాఖపట్నం, మంత్రులు, ఎంపీలు బెల్లాన చంద్రశేఖర్, ఎం వి వి సత్యనారాయణ, మత్స్య శాఖ మంత్రి మోపిదేవి వెంకట రమణారావు, మత్స్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పూనం మాలకొండయ్య మరియు ఆంధ్రప్రదేశ్ మత్స్య శాఖ అధికారులకు బాధిత కుటుంబాలు మరియు బోటు వారి తరపున వాసుపల్లి జానకిరామ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్పా, సెలూన్‌లు మహిళలకు స్వర్గధామం

**- మిస్ ఏపీ నందిత - స్పా నిర్వాహకురాలు జాయ్**



మురళీనగర్ : స్పా, సెలూన్‌లు మహిళలకు స్వర్గధామం వంటివని మిస్ ఆంధ్రప్రదేశ్ 2019 నందిత కవిటి అన్నారు. విశాఖ నగరం మురళి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎడ్జ్ స్పా, యూని సెక్స్ సెలూన్‌ని ఆమె ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందాన్ని ప్రేమించే మహిళలకు ఇటువంటి స్పాలు ఎంతో అవసరమన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన ఎడ్జ్ స్పాని ప్రతి ఒక్కరూ సందర్శించి ఇక్కడ ప్రత్యేకతలను ఉపయోగించుకోవాలని కోరారు. స్పా నిర్వాహకురాలు జాయ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ సెలూన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రారంభించడానికి విచ్చేసిన మిస్ ఆంధ్ర ప్రదేశ్ నందితకు కృతజ్ఞతలు తెలిపారు.

## డెన్మార్క్ ఓపెన్ నుంచి పీవీ సింధు నిష్క్రమణ

వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన పీవీ సింధు.. 17 ఏళ్ల కుర్ర షట్లర్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. 40 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో సింధు.. ఓ ఐదారు నిమిషాలు మాత్రమే చెప్పుకోదగ్గ పోటీనివ్వగలిగింది. డెన్మార్క్ ఓపెన్‌లో భారత్‌కి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఒడెన్స్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీ ఫస్ట్ రౌండ్‌లోనే సైనా నెహ్వాల్, కిదాంబి శ్రీకాంత్ ఓడిపోగా.. తాజాగా సెకండ్ రౌండ్‌లో పీవీ సింధు కూడా పరాజయాన్ని చవిచూసింది. దీంతో.. టోర్నీలో పతక ఆశలు దాదాపు ముగిసిపోయినట్లే కనిపిస్తున్నాయి. మహిళల సింగిల్స్‌లో భాగంగా గురువారం దక్షిణ కొరియా షట్లర్ అన్సే యంగ్‌తో పోటీపడిన పీవీ సింధు.. 14-21, 17-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది. ఇటీవల వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన పీవీ సింధు.. కేవలం 17 ఏళ్ల వయసు ఉన్న యంగ్ దూకుడు ముందు పూర్తిగా తేలిపోయింది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com